రెండు చుక్కలు - పోలియోపై నిరంతరంగా విజయం

జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి ఏ. ఉమామహేశ్వర కుమార్

విశాలాంధ్ర-కడప : ఈనెల 21న జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంపై జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. ఉమామహేశ్వర కుమార్ తమ చాంబర్‌లో శనివారం ప్రెస్ మీట్ నిర్వహించారు. జిల్లాలో 2,28,207 మంది 0-5 సంవత్సరాల లోపు పిల్లలను గుర్తించామన్నారు. పోలియో చుక్కలు వేయడానికి 2103 పోలియో సెంటర్స్‌లలో పోలియో చుక్కలు వేయుటకు ఏర్పాటు చేయడం జరిగినది. 8,264 మంది వ్యాక్సినేటర్స్ ద్వారా 0 - 5 సంవత్సరాలలోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేయుటకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. ప్రజలు ఆదివారం జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమంలో పిల్లలందరికీ మీ సమీప స్కూల్స్‌లో, విలేజ్ హెల్త్ క్లినిక్స్‌లో పోలియో చుక్కలు వేయించాలని సూచించారు. బస్ స్టాండ్, రైల్వేస్టేషన్లలోగాని పోలియో చుక్కలు తమ పిల్లలకి వేయించుకోవచ్చని తెలియజేశారు. 21న పోలియో చుక్కలు వేసుకోని వారు సోమ, మంగళవారం ఇంటివద్దకు వచ్చి వేస్తారు. బ్యానర్లు పోస్టర్లు అన్నీ స్టేట్ నుంచి అందినవి వాటిని మండల గ్రామస్థాయి వరకు పంపించామన్నారు. కావున ఈ అవకాశాన్ని కడప ప్రజలందరూ సద్వినియోగం చేసుకొని పోలియో రహిత కడప జిల్లాగా చేయాలని ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఏ. ఉమామహేశ్వర కుమార్ కోరారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్స్ డెమో సిబ్బంది పాల్గొన్నారు.



విశాలాంధ్ర

వైఎస్ఆర్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా

కువైట్లో సువాసి ప్రసాద్ బాబు అభినందన సభ

విశాలాంధ్ర -వీరబల్లి : కువైట్‌లో ఘనంగా రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు మరియు సుండుపల్లి మండల టీడీపీ అధ్యక్షులు చప్పిడిరమేష్ నాయుడు వీరివురు నూతనంగా యిన్నికైనా సందర్భంగా అభినందన సభ ఏర్పాటు చేశారు. సుగవాసి యువసేన అధ్యక్షులు ఎన్నారై టీడీపీ నేత కాంచన రెడ్డి శేఖర్ ఆధ్వర్యంలో, రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడిగా సుగవాసి ప్రసాద్ బాబు, సుండుపల్లె మండల అధ్యక్షుడిగా చప్పిడి రమేష్ నాయుడు ఎన్నికైన సందర్భంగా ఈ సభను ఏర్పాటు చేశారు. టీడీపీ ఎన్నారై కూటమి నాయకుల కార్యకర్తల సౌజన్యంతో కాంచన రెడ్డిశేఖర్ ఆహ్వానం మేరకు ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మదనపల్లి ఎమ్మెల్యే షాజహాన్ బాషా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి నూతనంగా ఎన్నికైన నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. తదనంతరం వైసీపీ యువ నాయకులు ఖాన్ భాయ్ వారి మిత్ర బృందం దాదాపుగా 20 మంది కార్యకర్తలు వైసీపీ పార్టీని వీడి టీడీపీ కండువాలు వేసి టీడీపీ పార్టీలోకి ఆహ్వానించిన మ్మెల్యే షాజహాన్ బాషా తదనంతర ఆయన మాట్లాడుతూ గల్ఫ్ దేశంలో ఈ స్థాయిలో రాజకీయ సమావేశం నిర్వహించడం విశేషంగా నిలిచిందన్నారు. ఈ సందర్భంగా రాజంపేట పార్లమెంట్ అధ్యక్షుడు సుగవాసి ప్రసాద్ బాబు కార్యకర్తలను ఉద్దేశించి చరవాణిలో మాట్లాడుతూ విదేశాల్లో ఉన్నప్పటికీ తెలుగు దేశం పార్టీ కోసం అంకితభావంతో పనిచేస్తున్న టీడీపీ ఎన్నారై నాయకుల కార్యకర్తల సేవలు అభినందనీయమని ఆయన అన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్త ఐక్యతతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.రానున్న రోజుల్లో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తూ, గల్ఫ్ దేశాల్లోనూ టీడీపీని బలమైన శక్తిగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. కాంచన రెడ్డి శేఖర్ వంటి నాయకుల కృషితో కువైట్‌లో పార్టీకి మంచి ఆదరణ లభిస్తోందని ప్రశంసించారు.ఈ కార్యక్రమానికి సభకు హాజరైన టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు అభినందన సభను విజయవంతం చేశారు. అతిథులకు ప్రత్యేకంగా విందు ఏర్పాటు చేశారు.

ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరాన్ని ప్రారంభించిన డీఎస్పీ పుతి భావన

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: పోలీస్(రక్షణ) శాఖలో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు రోటరీ సర్వీస్ కాంప్లెక్స్ ట్రస్ట్ మరియు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో రోటరీ కంటి ఆసుపత్రి నందు ఏర్పాటుచేసిన ఉచిత కంటి పరీక్షల వైద్య శిబిరమును ప్రొద్దుటూరు డీఎస్పీ పుతి భావన శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీఎస్పీ భావన మాట్లాడుతూ అంతర్జాతీయ స్వచ్ఛంద సేవా సంస్థ అయిన రోటరీ క్లబ్ రోటరీ ట్రస్ట్ సభ్యుల సమితి ఆధ్వర్యంలో విరామం లేకుండా తీవ్ర ఒత్తిడితో తమ ఆరోగ్య పరిస్థితులను లెక్క చేయకుండా అవిశ్రాంతంగా పోలీసు శాఖలో విధులు నిర్వహించే సిబ్బంది మరియు వారి కుటుంబ సభ్యులకు రోటరీ కంటి ఆసుపత్రి నందు ఉచిత కంటి పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మనమందరము ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, అధునాతన యంత్ర పరికరాలతో అనుభవజ్ఞులైన కంటి వైద్య నిపుణుల చేత సేవాభావంతో ఏర్పాటు చేసినటువంటి ఈ కార్యక్రమం ఆదర్శనీయమని రోటరీ ట్రస్ట్ ప్రెసిడెంట్ ఎం.వి.ఎన్ ప్రభు రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి చొరవ చూపి ఈ కార్యక్రమాన్ని రొటేరియన్స్ అందరి సహకారంతో ఏర్పాటు చేయడం ఆనందంగా ఉందని పోలీసు శాఖ పక్షాన రొటేరియన్స్ అందరికీ అభినందనలు తెలిపారు. ట్రస్ట్ ప్రెసిడెంట్ ఎంవిఎన్ ప్రభు మాట్లాడుతూ రోటరీ కంటి ఆసుపత్రి సేవాభావంతో ఏర్పాటు చేసినదని మొదటిసారిగా పోలీసు శాఖ డి.ఎస్.పి భావన సారధ్యంలో కంటి ఆసుపత్రి నందు పరీక్షలు చేయించుకొనుటకు ఇంత పెద్ద ఎత్తున హాజరు కావడం మాకు చాలా ఆనందంగా ఉందని మా సేవలు ఇలాగే కొనసాగిస్తామని తెలియజేశారు. రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ గజ్జల వెంకటేశ్వర రెడ్డి మాట్లాడుతూ ప్రొద్దుటూరు రోటరీ క్లబ్ "సేవే లక్ష్యం రోటరీ ధ్యేయం" అన్న నినాదంతో రోటరీ సేవలు సమాజంలోకి విస్తృత పరుస్తూ సమాజాన్ని రోటరీకి పరిచయం చేస్తూ ఈ సేవా కార్యక్రమాలను విస్తృతంగా కొనసాగిస్తామని ప్రతి ఒక్కరూ రోటరీ సేవలను వినియోగించుకోవాలని, రక్షణ శాఖలో విధులు నిర్వహించే సిబ్బందికి కుటుంబ సభ్యులకు సేవలందించే భాగ్యం కలిగినందుకు రొటేరియన్స్ అందరమూ ధన్యులమయ్యామని తెలిపారు. ట్రస్ట్ సెక్రెటరీ జాకీర్ అహ్మద్ మాట్లాడుతూ రోటరీ కంటి ఆసుపత్రి నందు లక్షలాది కంటి పరీక్షలు 80000 పైగా కాటరాక్ట్ పరీక్షలు నిర్వహించడం జరిగిందని పోలీసు శాఖ ఈరోజు రోటరీ సేవలు వినియోగించుకొనుటకు రావడం ఆనందంగా ఉందని తెలిపారు. 70 మంది పైగా పోలీసు శాఖ సిబ్బంది కంటి పరీక్షలు చేయించుకున్నారని, డిఎస్పి భావనను ఘనంగా సత్కరించి భగవద్గీత అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐలు ఎం.నాగభూషణం, పి. వంశీనాథ్, డి.రామాంజనేయులు, ఎం.రాజగోపాల్, ఎస్.ఐలు సంజీవరెడ్డి, శ్రీనివాసులు, రాఘవేంద్రారెడ్డి, అరుణ్ రెడ్డి, రాజు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

డ్రోన్ సర్వే. జియో మ్యాప్ విజయవంతం చేయాలి

విశాలాంధ్ర - వీరబల్లి : గ్రామాలలో గ్రౌండ్ సర్వే జియో మ్యాప్ ద్వారా భూములు సర్వే చేయాలని పలు అధికారులు కోరారు. ఈ సందర్భంగా శనివారం వీరబల్లి మండల పరిషత్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న గ్రామ ఆబాది ప్రాంతాల సర్వే పథకం గురించి పంచాయతీ కార్యదర్శులు, గ్రామ సర్వే యర్‌లు, గ్రామ రెవిన్యూ అధికారులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్‌లు డిజిటల్ అసిస్టెంట్స్‌కు ఎంపీడీఓ గౌస్ భాషా డిప్యుటీ ఎంపీడీఓ జ్యోతీశ్వర రాజు ఆధ్వర్యంలో శిక్షణా కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ శిక్షణా శిబిరంలో డిప్యుటీ ఎంపీడీఓ జ్యోతీశ్వర రాజు మాట్లాడుతూ డ్రోన్ సర్వే, జియో మ్యాపింగ్ ద్వారా గ్రామంలో ఇళ్లున్న ప్రాంతాల్ని కొలిచి, ప్రతి ఇంటిస్థలానికి స్పష్టమైన బౌండరీలతో మ్యాప్ తయారు చేస్తారని,ఆ సర్వే ఆధారంగా ప్రతి యజమానికి ప్రాపర్టీ కార్డు ఇస్తారని,ఇది లీగల్ యాజమాన్య పత్రం లా పనిచేస్తుందని,ప్రజలకు లాభాలు ఇల్లు-స్థలం మీద యాజమాన్యం క్లియర్‌గా రికార్డుల్లో ఉంటందంతో తగాదాలు, కోర్టు కేసులు తగ్గుతాయని, ప్రాపర్టీ కార్డు ఉండడం వల్ల ఆస్తిని బాంధకంగా పెట్టుకుని బ్యాంకుల నుంచి లోన్లు తీసుకోవడం సులువవుతుందన్నారు.సర్వే జరిగే గ్రామంలో స్వామిత్వ పథకం ద్వారా డ్రోన్ సర్వే చేసి, ప్రతి ఇంటికి ప్రాపర్టీ కార్డు ఇచ్చి, ప్రజల ఆస్తి హక్కులను స్పష్టం చేయబోతున్నారు. దీంతో తగాదాలు తగ్గి, లోన్లు, పన్నుల వ్యవస్థ, గ్రామ ప్లానింగ్ సులభమవుతుందని తెలియచేసారు.

స్వచ్ఛ భారత్ స్వచ్ఛాంధ్రతో గ్రామాలు పరిశుభ్రం : ఎంపీడీవో రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర-బ్రహ్మంగారిమఠం : మండలం పరిధిలో ప్రతి పంచాయితీలో ఉన్న గ్రామంలో స్వచ్ఛభారత్ స్వచ్ఛ ఆంధ్ర రాష్ట్ర సంకల్పం మనందరి బాధ్యత అని ఎంపిడిఓ రామచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం బ్రహ్మంగారిమఠంలో స్వచ్ఛ భారత్ స్వర్ణ భారత్ ఆంధ్ర కార్యక్రమం ఎంపీడీవో ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా రామచంద్రారెడ్డి మాట్లాడుతూ ఆరోగ్యకర జీవన విధానం పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ విధానాన్ని తగ్గించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతినెల మూడవ శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తుందని కావున ప్రజలందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములు అయ్యి పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. భావితరాల ఆరోగ్యకరమైన వాతావరణమే లక్ష్యంగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. ఉద్యోగులు మరియు సిబ్బంది విధులు నిర్వహించే ప్రదేశం కూడా ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకుంటే పని ఒత్తిడి తగ్గడమే కాక మరింత ఉత్తేజంగా విధులు నిర్వహించవచ్చని మండల అభివృద్ధి అధికారి సూచించారు. అంతకుముందు ర్యాలీ, ప్రతిజ్ఞ తదితర కార్యక్రమాలు నిర్వహించారు. కాగా మండలంలోని అన్ని పంచాయతీల్లో కూడా స్వచ్ఛాంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మండల పరిషత్ పరిపాలన అధికారి నరసయ్య, డిప్యూటీ ఎంపీడీవో వెంకటసుబ్బయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ వెంకటేష్, మండల విద్యాశాఖ, అధికారి పుల్లయ్య, వెలుగు ఏపీఎం ఓబులేసు, పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీరాజ్, సచివాలయ, సిబ్బంది వెలుగు, హౌసింగ్, ఏఈ నాగజ్యోతి వెలుగు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

తడి చెత్త, పొడి చెత్త వేరు చేయడంలో ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలి :శ్రీనివాసుల రెడ్డి, మాధవి రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'స్వర్ణ ఆంధ్ర - స్వచ్ఛ ఆంధ్ర' స్ఫూర్తితో కడప నగరంలో 'మన కడప - స్వచ్ఛ కడప' కార్యక్రమం ముమ్మరంగా సాగుతోంది. దీనిలో భాగంగా శనివారం కడప నగరంలోని 39వ డివిజన్ లో టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డప్పగారి శ్రీనివాసరెడ్డి, ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి మున్సిపల్ అధికారులతో కలిసి పర్యటించారు.నగరంలోని మసీమా బాబు సర్కిల్ వద్ద నుండి నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో ఐటీసీ కంపెనీ వారు చేపట్టిన 'వేస్ట్ టు వెల్త్' కార్యక్రమంలో శ్రీనివాసరెడ్డి , మాధవి నగరపాలక సంస్థ కమిషనర్ మనోజ్ రెడ్డి, అడిషనల్ కమిషనర్ రాకేష్ చంద్రం పాల్గొన్నారు. తడి చెత్త, పొడి చెత్తను వేరు చేసే ప్రక్రియపై స్థానిక ప్రజలకు స్వయంగా అవగాహన కల్పించారు. పారిశుద్ధ్య సేవలో కీలక పాత్ర పోషిస్తున్న స్వచ్ఛ మిత్ర సభ్యులకు ఈ సందర్భంగా ఐటీసీ వారి సహకారంతో ఆప్రాన్లను అందజేశారు.కడప నగరాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యకరంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని ప్రజల భాగస్వామ్యంతో మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర మైనార్టీ ఉపాధ్యక్షులు షేక్ జిలాని భాష , నగర అధ్యక్షుడు మన్సూర్ అలీ ఖాన్, లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ డైరెక్టర్ లోమడ మోహన్ రెడ్డి, సివిల్ సప్లై డైరెక్టర్ సుబ్బారాయుడు యాదవ్,డివిజన్ ఇన్చార్జ్ అపర్ణ, బూత్ ఇంచార్జిలు ఆరిఫ్, సతీష్, లక్ష్మణ్, రాము, ఫిరోజ్, సోహిల్, క్లస్టర్ ఇంచార్జ్ వాలి, కార్పొరేషన్ సిబ్బంది, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సాగునీరు వృదా కాకుండా నిల్వచేసి భూగర్భ జలాలను పెంచుదాం :ఎమ్మెల్యే, చైర్మెన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు: నియోజకవర్గంలో సాగునీరు వృదా కాకుండా ప్రతి నీటిబొట్టును నిల్వచేసి భూగర్భ జలాలను పెంచుకుందామని ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ అరవ శ్రీధర్, కడప కుడ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మెన్ తెలుగుదేశంపార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ముక్కా రూపానందరెడ్డి పేర్కొన్నారు. శనివారం సాయంత్రం పుల్లంపేట మండలంలోని కోనయ్యగారిపల్లి పరిధిలోని పూర్వపు పంట కాలువల ద్వారా ఎమ్మెల్యే, చైర్మెన్ చెరువులకు మళ్లించి స్థానిక పార్టీ, కూటమి నాయకులతో ప్రజలతో, రైతులతో కలసి భక్తిశ్రద్ధలతో జలహారతి పట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సీఎం చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు సాగునీరు వృదా చేయకుండా చెరువులకు, కుంటలకు మళ్లించి నిల్వ చేసుకుంటే భవిష్యత్తు తరాలకు ప్రయోజనం ఉంటుందన్నారు. భారతదేశానికి వెన్నుముక అయిన రైతన్నకు సాగునీటి ఇబ్బంది లేకుండా కృషి చేద్దామన్నారు.సాగునీటికి శాశ్వత పరిష్కారం చూపడమే మా లక్ష్యం అన్నారు.కోనయ్యగారిపల్లిపరిదిలో 20 సంవత్సరాల తరువాత కాలువ ద్వారా నీటి సమస్యను పరిష్కరించిన ఎమ్మెల్యే కి, చైర్మెన్ కి కోనయ్యగారిపల్లి ప్రాంత ప్రజలు, రైతులు, కూటమి నాయకులు హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి అబిమానాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో సింగమాల విశ్వనాధ రెడ్డి, మహెంధర్ రెడ్డి, మల్లికార్జున్ రెడ్డి,బత్తిన వేణుగోపాల్ రెడ్డి, నరసింహారెడ్డి, రాహుల్ రెడ్డి, కాపెర్ల చంద్రశేఖర్ నాయుడు, పోలిక ృష్ణమనాయుడు, చింతారెడ్డి గుండాల్ రెడ్డి,ముప్పాల రాజశేఖర్ రాజు,సిపి సౌభాగ్యవతి, హెూటల్ నారాయణనాయుడు, స్థానిక ప్రజలు, రైతులు తదితరులు జలహరతి కార్యక్రమంలో పాల్గొన్నారు.

పీలేరు పంచాయతీ భూమిలో రాత్రివేళ అక్రమ నిర్మాణాలు



విశాలాంధ్ర- పీలేరు :పీలేరు పట్టణం పరిధిలోని పద్మావతి నగర్ మొదలులో ఉన్న పీలేరు పంచాయతీకి చెందిన ప్రభుత్వ భూమిలో రాత్రివేళ అక్రమంగా నిర్మాణ పనులు చేపట్టడం ప్రజా స్వామ్యంపై, చట్టాలపై జరిగిన బహిరంగ దాడి అని ఎన్.ఎస్.యూ.ఐ రాష్ట్ర ఉపా ధ్యక్షులు మద్దెల. అమృత్ తేజ తీవ్రంగా మండిపడ్డారు. ఈ ఘటనపై ఎ.బి.ఎమ్.ఎస్.జె.ఏ.సి రాయలసీమ అధ్యక్షులు గుర్రం నారాయణ, ఎన్.ఎస్.యూ.ఐ అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాయి సంపత్‌తో కలిసి పీలేరు గ్రామ పంచాయతీ ఈవో బ్రహ్మానంద రెడ్డికి వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, 19 డిసెంబర్ 2025 న రాత్రి పీలేరు పట్టణం పద్మావతి నగర్ మొదలులో గల పంచాయతీ భూమిలో కొందరు వ్యక్తులు ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు ప్రారంభించడం అత్యంత ఆందోళనకరమని తెలిపారు. గ్రామ పంచాయతీ ఈవో గారికి కూడా ఫోన్ ద్వారా విషయాన్ని తెలియజేశామని చెప్పారు. అయినప్పటికీ అక్రమ నిర్మాణాలు ప్రారంభమవడం అధికార వ్యవస్థ వైఫల్యానికి నిదర్శనమని వారు ఆరోపించారు.తక్షణమే అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగించి, భూమిని పంచాయతీ ఆధీనంలోకి తీసుకోవాలని, అక్రమాలకు పాల్పడ్డ వారితో పాటు వారికి సహకరించిన వారిపైనా కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఎన్.ఎస్.యూ.ఐ ఆధ్వర్యంలో విస్తృత స్థాయి ఆందోళనలు చేపడతామని వారు హెచ్చరించారు.

ఘనంగా రాచమల్లు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎమ్మెల్యే రాచమల్లు ప్రసాద్ రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి. రాచమల్లు ప్రసాద్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వైసీపీ జిల్లా ఉపాధ్యక్షులు పోరెడ్డి నరసింహారెడ్డి, కాకర్ల నాగ శేషారెడ్డి, సౌరి సుభాష్ రెడ్డి, వరికూటి ఓబుల్ రెడ్డి, వైస్ చైర్మెన్ ఖాజా తదితరులు రాచమల్లు స్వగృహం చేరుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

డీ.ఎం ఇంటర్వెన్షన్ రేడియాలజీలో మొదటి ర్యాంక్ సాధించిన డా.భవానీ శంకర్

విశాలాంధ్ర-ప్రొద్దుటూరు: అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ న్యూ ఢిల్లీ వారు నిర్వహించిన జాతీయ స్థాయి డాక్టర్ ఆఫ్ మెడిసిన్ మెరిట్రస్టులో డి.భవాని శంకర్ మొదటి ర్యాంకు సాధించారు. శ్రీ చిత్రా తిరునాల్ ఇన్స్టిట్యూట్ ఫార్ మెడికల్ సైన్సెస్, టెక్నాలజి, తిరువనంతపురంలో (కార్డియోవ్యాస్కులార్ రేడియాలజి మరియు ఎండోవ్యాస్కులార్ ఇంటర్వెంసన్ విభాగములో) డాక్టరేట్ అఫ్ మెడిసిన్ లో సీటు సాధించారు. ఈయన తండ్రి డి.సుధాకర్ సి.ఐ.డి డిపార్ట్మెంట్ తిరుపతిలో పని చేస్తుండగా, తల్లి సుధమాధవి గృహిణిగా ఉన్నారు. 10వ తరగతి వరకు పట్టణంలోని స్థానిక గౌతమ్ హైస్కూల్ ప్రొద్దుటూరులో, ఇంటర్ విజయవాడలో చదివారు. కర్నూల్ మెడికల్ కళాశాలలో ఎంబిబిఎస్ చదివాడు. ఎండో వ్యాస్కులార్ ఇంటర్ వెన్షన్ రేడియాలజీలో డి. ఎం చేసి ప్రజలకు సేవ చేస్తానని భవాని శంకర్ తెలిపారు. ఈ ఘణతను సాధించిన సందర్భంగా గౌతమ్ విద్యాసంస్థల కరస్పాండెంట్ టి.సుధీర్, డైరెక్టర్ టి.మునిస్వామి నాయుడు మరియు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు.

జగనన్నకు ముందస్తు జన్మదిన వేడుకలు..

విశాలాంధ్ర- పులివెందుల : వైఎస్ఆర్సిపి అధినేత వైయస్ జగన్మోహన్ రెడ్డి ముందస్తు జన్మదిన సందర్భంగా పులివెందుల పట్టణం ఎరుగుడి పల్లెలోని రాముని దేవాలయంలో ముందస్తు జన్మదిన వేడుకలను సూర్యనారాయణ, కేవీ వెంకట కుమార్, వెంకట స్వామి ఆధ్వర్యంలో ఘనంగా జరిపించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పులివెందుల మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి , పులివెందుల మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ , పార్టీ పట్టణ అధ్యక్షులు హాల్ గంగాధర్, కోళ్ల భాస్కర్, దాసరి చంద్రమౌళి, తదితరులు పాల్గొన్నారు. అలాగే వార్డులను ప్రజలు పెద్ద ఎత్తున జగనన్న ముందస్తు జన్మదిన వేడుకల్లో కేక్ కట్ చేసే కార్యక్రమంలో పాల్గొన్నారు.

పేదలకు చట్టపరంగా భూమిని అందిస్తాం - ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర-చాపాడు : నిరుపేదలకు చట్టపరంగా భూమిని అందించడమే తన లక్ష్యమని ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ తెలిపారు. కడప ఆర్అండ్‌బి గెస్ట్‌హౌస్ మీటింగ్ హాలులో శుక్రవారం రెవెన్యూ ఉన్నతాధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ త్వరలో సచివాలయంలో మంత్రి నారా లోకేష్‌ను కలిసి ఇప్పటి వరకు పూర్తి చేసిన భూ సర్వే వివరాలు గురించి చర్చించనున్నామని తెలిపారు. బ్రహ్మంగారిమఠం మండలంలో చేపట్టిన బోగస్ ఆన్‌లైన్ భూముల గుర్తింపు ప్రక్రియ పురోగతిపై రెవెన్యూ అధికారులతో చర్చించారు. ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లకు లొంగకుండా అర్హులకు న్యాయం చోటు చేసుకోకుండా నిష్పక్షపాతంగా ఈ ప్రక్రియ ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలన్నారు. బద్వేల్ ఆర్‌డీవో చంద్రమోహన్ మాట్లాడుతూ ఇప్పటికే చాలా గ్రామాల్లో ఫీల్డ్ వర్క్ మొదలుపెట్టి పూర్తి చేశామన్నారు. ఈ సమీక్షా సమావేశంలో స్పెషల్ ఆఫీసర్ శిరీషా, బి.మఠం తాహసీల్దార్ కార్తీక్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్టీయు రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా హైమావతి

విశాలాంధ్ర-పుల్లంపేట : మండల పరిధిలోని కొత్తపేట మోడల్ ప్రైమరీ ఎస్టీయు స్కూల్‌లో పీఎస్ ఎస్‌హెచ్ఎంగా పనిచేస్తున్న డా.జిపి హైమావతిని ఎస్టీయు రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా రాష్ట్ర కమిటీ డాక్టర్ జిపి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈమె మొదటి నుండి ఎస్టీయులోనే ఉంటూ అనేక కీలక పదవులు చేపట్టారు. సామాజిక సాంస్కృతిక సాహిత్య కార్యక్రమంలో పాల్గొని సావిత్రిభాయి పూలే అవార్డు మదర్‌థెరిసా అవార్డు, దుర్గాభాయి దేశ్‌ముఖ్ అవార్డు, మహిళా రత్న అవార్డు, జాతీయ స్థాయి కవి సమ్మేళనంలో పాల్గొని అనేక సన్మానాలు పొందారు. రాష్ట్ర కమిటీ గుర్తించి రాష్ట్ర మహిళా కన్వీనర్‌గా ఏకగ్రీవంగా ఎన్నుకోవడం అభినందనీయమని ఎస్టీయు మండల అధ్యక్షులు సయ్యద్ సత్తాజ్, ప్రధాన కార్యదర్శి సిద్దయ్య, ఆర్థిక కార్యదర్శి శివరాం, ప్రసాద్ తెలిపారు.

విద్యార్థులు జ్ఞానాభివృద్ధి పొందాలి - ఎంఈఓ

విశాలాంధ్ర-పుల్లంపేట : విద్యార్థులు అన్ని రంగాల్లో అవగాహన పెంచుకొని జ్ఞానాభివృద్ధి పొందాలని ఎంఈవో చక్రధర్‌రాజు పేర్కొన్నారు. శనివారం మండల పరిధిలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల విద్యార్థులు ఎంఈఓ ఆధ్వర్యంలో తుమ్మలబైలు అటవీ క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞాన సముపార్జనలో క్షేత్రస్థాయి పర్యటనలు ఎంతో అవసరమని పర్యావరణ విద్య కూడా విద్యార్థులకు ఎంతగానో అవసరమన్నారు. అనంతరం రాజంపేట నగరవనంలో పర్యావరణం మీద చిత్రలేఖన పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ దత్తాత్రేయ, ప్రధానోపాధ్యాయులు మురళీధర్, ఆలీ అక్బర్, ఉపాధ్యాయులు భారతి, సయ్యద్ సర్తాజ్ హుస్సేన్, సుబ్బారెడ్డి, స్రవంతి, నరసింహులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

గోపన్నపల్లిలో ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కార్యక్రమం

విశాలాంధ్ర-గాలివీడు: మండలంలోని గోపనపల్లె గ్రామంలో డిసిసి బ్యాంకు ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్య అవగాహన కార్యక్రమం నిర్వహించారు. డిసిసి బ్యాంక్ మేనేజర్ స్వాతి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకు అకౌంట్లు, వివిధ ఇన్సూరెన్స్ పథకాలు, లాకర్ సౌకర్యం, పొదుపు ప్రాముఖ్యత వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా కళాజాత బృందానికి చెందిన ఎం. రామాంజనేయులు మాటల ద్వారా, పాటల ద్వారా, మ్యాజిక్ ప్రదర్శనల ద్వారా సాధారణ ప్రజలకు సులభంగా అర్థమయ్యే రీతిలో వివరించి ఆకట్టుకున్నారు. ఈకార్యక్రమానికి గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరై, బ్యాంకింగ్ సేవలపై విలువైన సమాచారం పొందారు.

మైదుకూరు మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే పుట్టా

విశాలాంధ్ర - మైదుకూరు : మైదుకూరు మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డులో రోడ్డు పనులకు, ఏడవ వార్డులో రోడ్డు పనులకు, అంబేద్కర్ విగ్రహం వద్ద డ్రైనేజీ పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మేధా డిఫెన్స్ అకాడమీ లో ఏర్పాటు చేసిన జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించాలని ప్రభుత్వ ఉద్దేశం అందులో భాగంగానే జాబ్ మేళా ఏర్పాటు చేశాం.15 కంపెనీలు జాబ్ మేళాలో పాల్గొనేందుకు వచ్చాయి 860 ఉద్యోగాల కల్పన లక్ష్యం 506 మంది నిరుద్యోగులు జాబ్ మేళాకు దరఖాస్తు చేసుకున్నారు.చదువు ముగిసిన తరువాత ఉద్యోగం చేసి తల్లిదండ్రులను కుటుంబాన్ని పోషించుకోవాలన్నదే ఆశయంగా ఉంటుంది.ఉద్యోగం చేయాలన్న పట్టుదల ఉన్నప్పుడే ఉద్యోగం సాధించి ఉద్యోగం చేయగలం,పరిశ్రమలు ఇచ్చే పనులు కష్టపడి చేస్తేనే జీతాలు ఇస్తాయి,ఏ రంగంలోనైనా కష్టపడితేనే ఫలితం ఉంటుంది.తల్లితండ్రులు మనకోసం ఎంతో కష్టపడి చదివిస్తారు దానిని గుర్తుంచుకోవాలి.నిరుద్యోగులను పరిశ్రమ ప్రతినిధులు అప్లికేషన్ తీసుకున్న వెంటనే నీకు సరిపడతారా లేదా అన్నది చూసుకోండి.నిరుద్యోగులను తిప్పుకునే పద్ధతి మంచిది కాదు.కంపెనీలు మీకు సరిపడా అభ్యర్థులనే ఎన్నుకొని ఉద్యోగాలు కల్పించండి. ఆఫీసుల చుట్టూ తిప్పుకుంటే కంపెనీల పై చర్యలు తీసుకుంటా,మైదుకూరులో ఇంత మందికి ఉద్యోగాలు కల్పిస్తున్న కంపెనీలకు కృతజ్ఞతలు ఈరోజు ఉద్యోగానికి ఎంపికైన వారితో మళ్లీ నెల రోజుల తర్వాత సమావేశం నిర్వహించి అభినందిస్తాము ఉద్యోగాలు కల్పించిన కంపెనీలకు ప్రభుత్వం తరఫున సహాయ సహకారాలు అందిస్తాం,అంగన్వాడీ సేవలను మరింత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా డిజిటల్ నమోదు ప్రక్రియను ప్రారంభించిన ఎమ్మెల్యే.నేడు మైదుకూరు ఎంపీడీఓ కార్యాలయంలో అంగన్వాడీ టీచర్లకు ప్రభుత్వం మంజూరు చేసిన స్మార్ట్ సెల్‌ఫోన్లను పంపిణీ చేసిన మైదుకూరు ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్,డిజిటల్ నమోదు ప్రక్రియ ద్వారా సేవలు మరింత మెరుగుపడతాయి అంగన్వాడి ఉద్యోగులు ఎమ్మెల్యే దృష్టికి పలు సమస్యలు తీసుకొని రాగ, సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్ ఈ కార్యక్రమంలో మైదుకూరు అవార్డు కౌన్సిలర్, మార్కెట్ యార్డ్ చైర్మన్ ఏపీ రవీంద్ర, మైదుకూరు టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరిబాబు, ధనపాల జగన, బి ఎన్ శ్రీనివాసులు, పాశం మారుతి,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమంపై అవగాహన ర్యాలీ

విశాలాంధ్ర-కడప : ఈనెల 21న జరగబోయే పల్స్ పోలియో కార్యక్రమం పై జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ఏ. ఉమామహేశ్వర్ కుమార్ శనివారం ఈ కార్యక్రమముపై ప్రజలలో అవగాహన కల్పించుటకు జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ కార్యాలయం నందు ర్యాలీని ప్రారంభించినారు. 0-05 సంవత్సరముల లోపు పిల్లలందరికీ పోలియో చుక్కలు వేపించాలని, స్లొగన్స్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తూ, ఐటిఐ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగినది. తదుపరి ఐటిఐ సర్కిల్ నందు పల్స్ పోలియో కార్యక్రమంపై ప్రతిజ్ఞ చేయించడం జరిగినది. ఈ కార్యక్రమములో ప్రోగ్రాం ఆఫీసర్స్, పట్టణ ఆరోగ్య కేంద్రాల ఏఎన్ఎంలు, ఆశాలు వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయపు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

కలికిరిలో ముమ్మరంగా స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర-కలికిరి :కలికిరి మండలంలోని సచివాలయం4లో సర్పంచ్ ఎల్లయ్య అధ్యక్షతన స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమము పై గ్రామ సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యావరణ అవగాహన రంగంలో స్వయం ఉపాధి, వ్యాపార అవకాశాలు, పర్యావరణ రంగంలో నైపుణ్యాభివృద్ధి ప్రోత్సాహం, వ్యర్థాల సేకరణ, రవాణా, వనరుల పునఃప్రాప్తి, రీసైక్లింగ్ మరియు అప్‌సైక్లింగ్‌కు సంబంధించిన కార్యకలాపాల అభివృద్ధి, స్థానిక ఆవిష్కరణలు,భారతీయ జుగాడ్ (తాత్కాలిక/సృజనాత్మక) పరిష్కారాల ప్రోత్సాహం ద్వారా అత్యవసర హరిత ఆర్థిక అవకాశాలను సృష్టించడం. వంటి కార్యక్రమాలున్నాయి. ఈ కార్యక్రమంలో ఎంపిడివో పి. భానుమూర్తి రావు, డిప్యూటీ ఎంపిడివో మొహమ్మద్ రియాజ్ ఉద్దీన్, మండల స్వచ్ఛ భారత్ మిషన్ రిసోర్స్ కోఆర్డినేటర్, శంకర్, గ్రామ పంచాయతీ ఈఓ అశోక్, గ్రామ కమిటీ అధ్యక్షులు, యోగేష్ రెడ్డి, గ్రామ ప్రముఖులు, రెడ్డెప్ప రెడ్డి, సచివాలయం సిబ్బంది,వెలుగు, ఆశా వర్కర్లు,తదితరులు పాల్గొన్నారు.

పంటలను కచ్చితంగా పంట నమోదు చేసుకోవాలి :జెడిఏ చంద్ర నాయక్

విశాలాంధ్ర-కడప : కడప మండలంలోని పాలెం పల్లి గ్రామంలో నిర్వహించిన వరి పంటకోత ప్రయోగానికి జిల్లా సంయుక్త సంచాలకులు బి. చంద్ర నాయక్ శనివారం హాజరై పంటకోత ప్రయోగాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా జెడిఎ చంద్రనాయక్ రైతులతో మాట్లాడుతూ వరి ధాన్యాన్ని కడప మండలం నకు కేటాయించిన వరి కొనుగోలు కేంద్రమైనటువంటి ప్రాథమిక వ్యవసాయ పరపతి సంఘం, (సొసైటీ), అలంకాన్ పల్లె ద్వారా రైతులు వరి అమ్ముకోవచ్చని దీని కోసము రైతులు వరి ధాన్యాన్ని ఆరబెట్టి 17% తేమశాతం ఉండేటట్లు మరియు ప్రభుత్వం వారి నాణ్యత ప్రమాణాలకు లోబడి ఉన్న వరి ఏ గ్రేడ్ ధాన్యాన్ని కింటాకు రూ.2389 ప్రభుత్వం కొనుగోలు చేస్తారని తెలియజేశారు. దీని కోసం రైతులు పంట నమోదు చేయించుకొని ఉండి వ్యవసాయ శాఖ సిబ్బందిని సంప్రదించి అమ్మకానికి రిజిస్ట్రేషన్ చేయించుకుని ధాన్యం అమ్ముకొనవచ్చని తెలిపారు. అదేవిధంగా రబీలో సాగు చేసినటువంటి పంటలను కచ్చితంగా పంట నమోదు చేయించుకోవాలని రైతులకు తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ సిబ్బంది పంట నమోదు కచ్చితంగా ఎటువంటి పొరపాట్లకు అవకాశం ఇవ్వకుండా చేయాలని వ్యవసాయ శాఖ సిబ్బందికి సూచించడం జరిగినది.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సురేష్ కుమార్ రెడ్డి, వ్యవసాయ శాఖ సిబ్బంది రాధిక, కవిత, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పోరుమామిళ్ల తాసిల్దార్‌ను సస్పెండ్ చేయాలి :ఆర్‌సిపి రాష్ట్ర కార్యదర్శి రవిశంకర్ రెడ్డి

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : అక్రమాలకు మ్యుటేషన్లకు పాల్పడి పేదవాళ్ల భూమిని, అన్యాక్రాంతం చేసిన పోరుమామిళ్ల తాసిల్దార్‌ను దానికి సహకరించిన వీఆర్వోను, ఆర్ఐని అందరిని సస్పెండ్ చేయాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ రాష్ట్ర కార్యదర్శి రవి శంకర్ రెడ్డి డిమాండ్ చేశారు. పోరుమామిళ్ల, రంగసముద్రం పంచాయతీ నర్సింగ పల్లె గ్రామానికి చెందిన, గంప చలపతి, సర్వేనెంబర్ 413, లో 91 సెంట్ల భూమి ఉందని, అది వాళ్ళ తాత, వారి తమ్ముళ్ళ నుంచి కొనుక్కోవడం ద్వారా, సంక్రమించిన భూమి అని తెలిపారు. ఐతే! శివకుమార్ అనే వ్యక్తికి, కర్ణాటక సంబంధించిన మరొక వ్యక్తికి 68 సెంట్ల భూమిని అక్రమంగా తాసిల్దార్ మీటేషన్ చేసి, దాని నుండి తుపాకుల ప్రసాద్ కు అమ్మడమే కాకుండా, దానిని మరొకరికి అమ్మడానికి తాసిల్దార్ బ్రోకర్ అవతారం ఎత్తారని ఆయన ధ్వజమెత్తారు. ఈ భూమి హైకోర్టులో ఉన్నదని రిట్ టిషన్ నెంబర్ 2735, 2021సం నుంచి హైకోర్టులో కేసు జరుగుతున్నదిని, అలాగే జిల్లా జెసి కోర్టులో కూడా ఈ కేసు నడుస్తున్నదని ఆయన తెలిపారు. జెసి కోర్టు నందు మే19 లో ఒక వాయిదా, అక్టోబర్ లో వాయిదా జరిగిందని, పై విషయాలన్నీ తాసిల్దార్ కు తెలుసునని ఆయన వివరించారు.అన్నీ ఉన్నప్పటికీ కూడా అధికార బలంతో తాసిల్దార్, వీఆర్ఓ, ఆర్ఐలను, వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేయాలని, వారి పైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, రాయలసీమ కమ్యూనిస్టు పార్టీ కోరుతున్నది. కార్యక్రమంలో బాధితులు పాల్గొన్నారు.

రెండు చుక్కలు జీవన రక్షణ : సుగవాసి ప్రసాద్ బాబు

విశాలాంధ్ర - రాయచోటి : ప్రేమగా పెంచుకుంటున్న మన చిన్నారుల భవిష్యత్తు బంగారుమయం కావాలంటే వారి ఆరోగ్యం పదిలంగా ఉండాలని రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షులు సుగవాసి ప్రసాద్ బాబు అన్నారు. అందుకే మన కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు , ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబుఆదివారం రాష్ట్రవ్యాప్తంగా పల్స్ పోలియో కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున కూటమి ప్రభుత్వం నిర్వహిస్తోంది. ఐదేళ్లలోపు ఉన్న ప్రతి చిన్నారికి తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించాలని రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ ఇప్పటికే తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఈ బృహత్తర కార్యక్రమం కోసం ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు పూర్తి చేసింది. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 54 లక్షల మంది చిన్నారులకు చుక్కలు అందించే లక్ష్యంతో 38 వేలకు పైగా పోలియో బూత్‌లను సిద్ధం చేశారు. ఎక్కడా కొరత లేకుండా 61 లక్షల డోస్‌లను ఇప్పటికే జిల్లాలకు సరఫరా చేశారు. ఒకవేళ మీరు రేపు ఏదైనా అత్యవసర పనిలో ఉండి బూత్‌లకు వెళ్లలేకపోయినా కంగారు పడాల్సిన అవసరం లేదు. ఈ నెల 22, 23 తేదీల్లో ఆరోగ్య సిబ్బంది స్వయంగా మీ ఇంటికే వచ్చి చిన్నారులకు పోలియో చుక్కలు వేస్తారు. కాబట్టి, మర్చిపోకుండా మీ పిల్లల ఆరోగ్యం కోసం ఈ కార్యక్రమంలో భాగస్వాములు అవ్వండి.

సేవా కార్యక్రమాలతో సేమి క్రిస్మస్, జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : వైఎస్సార్‌సీపీ దళిత నాయకులు నగర ప్రధాన కార్యదర్శి పల్లెకొండు సంపత్ అంగన్వాడీ నగర అధ్యక్షురాలు చైతల్య ఆధ్వర్యంలో ప్రేమలయం నిరాశ్రయుల వసతి గృహంలో ముందస్తు క్రిస్మస్,మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజంపేట పార్లమెంట్ పరిశీలకులు కే. సురేష్ బాబు పాల్గొని కేక్ కట్ చేసి పేదలకు బట్టలు టవల్స్ పంపిణీ చేసారు. ఈ సందర్భంగా వారు తెలుపుతూ నగర ప్రజలందరికి ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి అందరు ఆ యేసుక్రీస్తు వారి ఆశీస్సులతో సుఖ సంతోషంలతో ఉండాలని ప్రజలంతా క్రిస్మస్ సంతోషంగా జరుపుకోవాలని తెలిపారు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆయురారోగ్యాలతో సంతోషంగా ఉండాలని పాస్టర్ ఫిలిప్ పార్థన చేసారు ఈ కార్యక్రమం లో వైఎస్సార్‌సీపీ ఎస్ఈసీ మెంబెర్ యానాదయ్య, యస్సి సెల్ జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, మాజీ యస్సి సెల్ జిల్లా అధ్యక్షులు వినోద్ కుమార్,మాజీ మార్కెట్ యార్డ్ డైరెక్టర్ గోపాల కృష్ణ,షబ్బీర్,శ్యాంసున్, శబాష్టిన్, పల్లెకొండు రత్న కుమార్, యువకులు పాల్గొన్నారు.

జగనన్నకు ముందస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- పులివెందుల: పులివెందుల పట్టణంలో 21వ వార్డులోని చౌడేశ్వరి దేవాలయం నందు వార్డు కౌన్సిలర్ కోడిరమణ ఆధ్వర్యంలో మాజీ సీఎం వైయస్ జగన్‌ముందస్తు జన్మదిన వేడుకలు అట్టహాసంగా నిర్వహించారు. ఈ ముందస్తు జన్మదిన వేడుకలకు వార్డులోని ప్రజలు, మున్సిపల్ వైస్ చైర్మన్ వైస్ మనోహర్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, రాష్ట్ర నూరు భాషా సంఘం అధ్యక్షులు ఓతూరు రసూల్, దాసరి చంద్రమౌళి మాజీ కౌన్సిలర్ నాగరాజు తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ మనోహర్ రెడ్డి మాట్లాడుతూ మన మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు ఇలాంటివి ఎన్నో ప్రజల మధ్య జరుపుకోవాలని కాంక్షిస్తూ.. ఎల్లవేళలా ప్రజల క్షేమాలు కోరే నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.

బిజెపి యాత్ర... తెలుగుదేశం పార్టీకి “వైకుంఠ యాత్ర”

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ విమర్శ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : రాష్ట్రంలో మత విద్వేష బీజేపీచేపట్టిన అటల్ - మోదీ సుపరిపాలన యాత్ర టీడీపీకి వైకుంఠ యాత్రగా మారుతుందని కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్ హెచ్చరించారు. కడపలోని తన కార్యాలయంలో శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. అంతేకాకుండా బిజెపి యాత్ర టీడీపీ పతనానికి నాందిగా మారినట్లు తెలిపారు. బిజెపి పార్టీ చేపట్టిన ఈ యాత్ర ద్వారా తెలుగుదేశం పార్టీ పతనం ఆరంభమైందని పునరుద్ఘాటించారు. ముఖ్యమంత్రి,, టీడీపీ అధినేత చంద్రబాబు బిజెపితో జత కట్టడం వల్ల ఆ పార్టీ తిరోగమనం వైపు పయనిస్తోందని ఆరోపించారు. మత విద్వేష పాలనతో భారతదేశాన్ని ధ్వంసం చేస్తున్న బిజెపి పార్టీతో పొత్తు పెట్టుకున్న సీఎంకు పుట్టగతులు ఉండవన్నారు. దేశ విధ్వంసంలో బిజెపితో పాటుగా చంద్రబాబు కూడా పూర్తిగా బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. దేశంలో ప్రజాస్వామ్యం, లౌకికవాదం, సోదర భావం, శాంతి, సామరస్యం, పరమత సహనం నిర్దేశించిన భారత రాజ్యాంగానికి పూర్తిగా బద్ధ శత్రువైన బిజెపికి పూర్తిగా చంద్రబాబు సహకారం పట్ల ప్రజలు ఆగ్రహ వేశాలు వ్యక్తం చేస్తున్నారన్నారు. కాగా వాజపేయి మోదీ సుపరిపాలన అంటూ బిజెపి యాత్ర చేపట్టడం ఆ పార్టీకి సిగ్గుచేటన్నారు. అయితే అప్పట్లో ఉప ప్రధాని అద్వానీ మోడీకి రక్షణగా నిలబడ్డాడని స్పష్టం చేశారు. నరేంద్ర ఈ విధంగా నరేంద్ర మోడీ దుష్ట పరిపాలన, క్రూర పరిపాలన, మత విద్వేషాన్ని అటల్ బిహారీ వాజపేయి పూర్తిగా వ్యతిరేకించినట్లు తెలిపారు.రాష్ట్రంలో చేపట్టిన బిజెపి యాత్ర తో తెలుగుదేశం పార్టీతో పాటుగా ఆ పార్టీకి పూర్తిగా మద్దతునిస్తున్న యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీ, తెలుగుదేశం,జనసేన పార్టీలకు కూడా పుట్టగతులు ఉండవన్నారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు మయాన రహమతుల్లా ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలి సీఐ కృష్ణంరాజు నాయక్

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రం చేసుకోవాలని లక్కిరెడ్డిపల్లి సిఐ కృష్ణంరాజు నాయక్ పేర్కొన్నారు. స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణంలో పోలీస్ సిబ్బందిచే స్వచ్ఛ భారత్ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ శ్రమించాలని శ్రమ వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయన్నారు. మన చుట్టూ పరిసరాలను పరిశుభ్రతతో పాటు ఆరోగ్యం కూడా బాగుంటుందన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణము చుట్టూ మొత్తం పిచ్చి మొక్కలు చెట్లను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌కు పలువురి శుభాకాంక్షలు

విశాలాంధ్ర- కడప కలక్టరేట్ : కడప జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్‌గా ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన డి. భాను ప్రకాష్‌ని శనివారం జిల్లా గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కడప జిల్లా గ్రంథాలయ సంస్థ అభివృద్ధి, ఆధునీకరణ, ప్రజలకు మెరుగైన సేవల అందజేతకు సంబంధించి పలు ముఖ్యమైన అంశాలపై జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి సయ్యద్ అమీరుద్దీన్‌తో చర్చించారు. గ్రంథాలయాల పనివేళల మార్పు, ఖాళీగా ఉన్న పోస్టుల భర్తీ, లైబ్రరీ సెస్ బకాయిలు చెల్లింపులు, ఉద్యోగుల సంక్షేమానికి సంబంధించిన ఇతర ముఖ్యమైన అంశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర జిల్లా గ్రంథాలయ సంస్థల ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాదెండ్ల బాబ్జి చైర్మన్ డి. భాను ప్రకాష్ దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై చైర్మన్ డి. భాను ప్రకాష్ సానుకూలంగా స్పందిస్తూ, కూటమి ప్రభుత్వం హయాంలో కడప జిల్లాను గ్రంథాలయ వ్యవస్థలో ఒక మోడల్ జిల్లాగా తీర్చిదిద్దేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించి అమలు చేస్తామని హామీ ఇచ్చారు. ఉద్యోగుల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రాజ్ కుమార్, లైబ్రేరియన్స్ ఏ. కృష్ణ కిషోర్ రెడ్డి, జింకా చంద్ర శేఖర్, కె.నవాబ్ జాన్, టి. సురేష్, పి.ఇబ్రహీం, రికార్డ్ అసిస్టెంట్స్ కిరణ్ ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

రబి పంటలు తప్పనిసరిగా ఈ-పంట నమోదు చేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి రమేష్ పిలుపు

విశాలాంధ్ర - లింగాల : మండలంలో రబి 2025-26 సీజన్‌లో సాగు చేసిన ప్రతి పంటను తప్పనిసరిగా ఈ-పంటలో నమోదు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రమేష్ రైతులకు సూచించారు. ఈ-పంట నమోదు కోసం రైతు సేవా కేంద్రాల సిబ్బందికి అప్లికేషన్ అందుబాటులో ఉందన్నారు. పెద్దకూడాల, తెర్నంపల్లె గ్రామాల్లో జరుగుతున్న ఈ-పంట నమోదు కార్యక్రమాన్ని ఆయన పరిశీలించారు. ఎటువంటి అవకతవకలు లేకుండా ఖచ్చితంగా పంట నమోదు చేయాలని, నమోదు ఆధారంగానే పంట భీమా, పంట నష్ట పరిహారం, వడ్డీ లేని రుణాలు వంటి ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని తెలిపారు. మండల వ్యాప్తంగా రబి సీజన్‌లో సుమారు 7,500 ఎకరాల్లో పంటలు సాగులో ఉన్నాయని పేర్కొన్నారు. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో శెనగ పంటలో పచ్చ పురుగు, లద్దె పురుగు కనిపిస్తున్నాయని, నివారణకు తగిన మందులు పిచికారీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది తేజ, రైతులు పాల్గొన్నారు.

బ్యూటిఫుల్ ఐస్ ఇన్ ఏపీ టైటిల్ గ్రహీత ను సన్మానించిన జై భీమ్ మాల మహాసేన.

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో విజయవాడలోని ఎస్.ఎన్ కన్వెన్షన్ సెంటర్లో సినీ దర్శకులు శ్రీ సతీష్ అడ్డాల గారి ఆధ్వర్యంలో జరిగిన మిస్ ఆంధ్ర ప్రదేశ్ పోటీలలో కడప మాసాపేటకు చెందిన జై భీమ్ మాల మహాసేన కార్యదర్శి అయ్యావారయ్య కుమార్తె మాల జాతి ముద్దు బిడ్డ డాక్టర్ హేమలత బ్యూటిఫుల్ ఐస్ ఇన్ ఆంధ్ర ప్రదేశ్ అనే టైటిల్ను గెలుచుకున్న సందర్భంగా జై భీమ్ మాల మహాసేన ఆధ్వర్యంలో అధ్యక్షులు పల్లెకొండు సంపత్ కుమార్ ప్రధాన కార్యదర్శి చైతల్య ఘనంగా సన్మానించారు. దళిత కుటుంబం లోపుట్టి డాక్టర్ చదివి అందాల పోటీలలో కూడా ఈరోజు దళిత బిడ్డలు రాణించడం శుభ పరిణామం అని తెలిపారు.

పలు డివిజన్లో కడప నగర మేయర్ పాకా సురేష్ మార్నింగ్ విజిట్

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప నగర మేయర్ మార్నింగ్ విజిట్ లో భాగంగా 27,28,33,34,35,36 డివిజన్లోని ఇంటర్నేషనల్ ఫంక్షన్ హాల్ పక్కన కేసీ కెనాల్ కాలువ నుండి దేవుని కడప కట్ట రోడ్డు గౌస్ నగర్ రోడ్డు మేకల దొడ్డి ప్రాంతాలను కడప నగర మేయర్ పాక సురేష్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి పర్యటించారు.36 వ డివిజన్ లోని మౌలానా అబ్దుల్ కలాం ఆజాద్ పార్కును సందర్శించి వ్యాయామ పరికరాలను రిసీటిపై పార్క్ నిర్వహణ ను సక్రమంగా నిర్వహించాలని హార్టికల్చర్ ఏడి ఆదేశించారు.33,34, 35,36,27 వ డివిజన్ కార్పొరేటర్లు డివిజన్ ఇంచార్జిలు చాక్లెట్ గౌస్, అలీ అక్బర్, శంషీర్, రఫీ, జహీర్‌ల ఆధ్వర్యం లో కేసి కెనాల్ కట్ట రోడ్ నుండి దేవుని కడప వరకు గల రోడ్డు , డ్రైనేజ్ , కరెంట్ ట్రాన్స్ఫార్మర్,రోడ్ వైడ్నింగ్ సమస్యలను మేయర్ పరిశీలించారు.వైయస్ఆర్సీపీ రాష్ట్ర మాజీ ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కడప నగర మాజీ మేయర్ సురేష్ బాబు, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్ భాషా ఆధ్వర్యంలో కేసీ కెనాల్ కట్ట నుండి దేవునికడప రోడ్డు, డ్రైనేజ్ పనులు 80శాతం చక్కగా పూర్తి చేయడం జరిగిందనీ తెలిపారు. ఈ కట్ట రోడ్ కు నిధులను ఉపయోగించి పూర్తి చేయాలని, ఏస్ఈ చెన్నకేశవ రెడ్డి, డిఈ కిరణ్ కుమార్, ఏఈ శ్రీనివాస రెడ్డి లను ఆదేశించారు.ఈ కట్ట రోడ్డు డ్రైనేజ్, కేసి కెనాల్ కాలువ చుట్టూ పెరిగిన మొక్కలను తొలగించాలని, కాలవుల లోని సిల్ట్ తీసివేయుటకు ఎస్టిమేషన్ ప్రిపేర్ చేసి పూడికలను తీయించవలసినదిగా అధికారులను ఆదేశించారు. విజిట్ లో స్థానిక కో ఆప్షన్ మెంబర్ జహీర్ గారు గౌస్ నగర్ నుండి దేవునికడప కు వెళ్ళే మెయిన్ రోడ్డు పూర్తి కానందున ప్రమాదాలు జరుగుతున్నాయని తెలియజేయగా ఫోన్లో ఆర్ అండ్ బి అధికారులతో మాట్లాడి బిటి రోడ్ పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.బళ్ళారి రోడ్ 28 వ డివిజన్ ఆరిఫ్ గారి ఆధ్వర్యంలో మేకల దొడ్డి స్లాటర్ హౌస్ పరిశీలించి అనంతరం మేకల దొడ్డి డ్రైనేజ్ నుండి పోయే కాలువ నీరు స్మశానం గుండా వెళ్లకుండా మార్కెట్ యార్డ్ రోడ్డు వైపు గుండా వెళ్లేందుకు ఈఈ ధనలక్ష్మి, డిఈ,ఏఈలతో ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. సీనియర్ రాజకీయ నాయకులు పీవీఎస్ మూర్తి ని కలిశారు.ఈ పర్యటన లో వైఎస్ఆర్సిపి రాష్ట్ర ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ సునీల్ కుమార్ గారు , కార్పొరేటర్లు డివిజన్ ఇన్చార్జులు బాలస్వామి రెడ్డి,శ్రీ రంజన్ రెడ్డి, సుబ్బరాయుడు, మాజీ వేర్ హౌస్ చైర్మెన్ కరీముల్లా , వైఎస్ఆర్సిపి నార్త్ జోన్ అధ్యక్షుడు పవర్ అల్తాఫ్, మార్కెట్ యార్డ్ మాజీ వైస్ చైర్మన్ మియ్యా, పవన్ రెడ్డి ,వాసు స్థానిక నాయకులు ఫయాజ్, సద్దాం, నౌమన్, భాష, జాఫర్, అమెంటీస్ శానిటేషన్ అధికారులు పాల్గొన్నారు.

నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకే జాబ్ మేళా

విశాలాంధ్ర - దువ్వూరు : మైదుకూరు పట్టణంలో మేధా డిఫెన్స్ అకాడెమీ నందు జాబ్ మేళ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిధిగా మైదుకూరు నియోజక వర్గ ఎమ్మెల్యే పుట్ట సుధాకర్ యాదవ్ పాల్గొనటం జరిగింది. వారు మాట్లాడుతూ ప్రతీ నెలలో జాబ్ మేళా జిల్లా లోని నియోజక వర్గాలలో నిర్వహించడం జరుగుతుందని, మీ విద్యార్హతలకు అనుగుణంగా ఈ జాబ్ మేళాకు హాజరై మీకు నచ్చిన ఉద్యోగంలో స్థిరపడాలని అన్నారు. అదే విధంగా కళాశాల కరెస్పాండెట్ చెన్నం శెట్టి నరసింహులు మాట్లాడుతూ నిరుద్యోగ యువతి యువకులకు ప్రభుత్వం జాబ్ మేళాల ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తుందని అందరూ సద్వినియోగం చేసుకోవలని తెలిపారు. 16 కంపెనీలు పాల్గొన్నాయని దాదాపు 800 నియామకాలు ఉన్నాయి కావున, ఈ అవకాశాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ జాబ్ మేళాలో హెటిరో డ్రగ్స్, శ్రీ రామ్ లైఫ్ ఇన్సూరెన్స్, గ్రీన్ టెక్, ఎల్ యం ఎస్, కియా, ఏ ఐ ఎల్ డిక్షన్,చానల్ ప్లే వంటి 16 కంపెనీలు పాలుగొన్నాయి.ఈ జాబ్ మేళా కు 416 మంది నిరుద్యోగ యువత పాల్గొనగా 174 మంది సెలెక్ట్ అయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైదుకూరు టిడిపి పట్టణ అధ్యక్షుడు దాసరి బాబు, మార్కెట్ యార్డు చైర్మన్ ఏపీ రవీంద్ర,ధనపాల జగన్, బి ఎన్ శ్రీనివాసులు, మిల్లు శీను, పుట్ట ప్రభాకర్ యాదవ్,పాశం మారుతి, దువ్వూరు మండలం టిడిపి పట్టణ అధ్యక్షుడు బోరెడ్డి వెంకటరమణారెడ్డి, చీకిరి వెంకటసుబ్బయ్య, టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

మమ్మల్ని బతకనివ్వండి లేదా చంపేయండి

పోలీసుల వేధింపులపై కన్నీటి పర్యంతమైన పీటీయం శివప్రసాద్

విశాలాంధ్ర-మదనపల్లి :మేము ఆరాధించే బుద్ధుని విగ్రహం తలనరికేశారు. ఈ దుర్ఘటనపై నిరసన తెలపినందుకు మాపైనే తప్పుడు కేసులు పెట్టారు. మేము పూజలు చేయరాదని అర్నెళ్లుగా బుద్ధుని విగ్రహాన్ని ఇనుప కంచెలో బంధించారు. బుద్ధ విహారపై నిషేధాజ్ఞలు విధించారు. నిరసనలు, ర్యాలీలు, బహిరంగ సభలు నిర్వహించకూడదని హుకుం జారీచేశారు. ఇప్పుడేమో భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజ్యాంగ శిల్పి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేయడానికి, బాస్ జెండా ఎగురవేయడానికి కూడా ఆటంకం కల్పించారు అంటూ, శనివారం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకర్ల సమావేశంలో భారతీయ అంబేడ్కర్ సేన అధినేత పీటీయం శివప్రసాద్ పోలీసుల వేధింపులను ఏకరువు పెట్టారు. మమ్మల్ని బతకనివ్వండి, లేకుంటే ఒకేసారి చంపేయండి. ఇలా నిత్యం వేధింపులతో చావుబతుకుల మధ్య కొట్టుమిట్టాడేలా చేయకండి అంటూ కన్నీటి పర్యంతమయ్యారు.భారతీయ అంబేడ్కర్ సేన (బాస్) 14వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని, శనివారం మదనపల్లెలో బైకు ర్యాలీ నిర్వహించి, పలు చోట్ల బాస్ జెండాలను ఆవిష్కరించాలని బాస్ శ్రేణులు ఏర్పాట్లు చేసుకుని, మూడు రోజుల ముందే అనుమతి కోరుతూ పోలీసులకు దరఖాస్తు చేసుకోగా, రెండ్రోజుల పాటు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుకుని, శనివారం ఫోన్ చేసి, కేవలం ఇరవై మందితోనే బైకు ర్యాలీ చేసుకోవాలని, అనుమతి ఇచ్చారన్నారు. ఈ నేపథ్యంలో 20 మందితోనే వేడుకలకు సిద్ధమై, బెంగళూరు రోడ్డులోని అంబేడ్కర్ విగ్రహం వద్దకు చేరుకోగా, అప్పటికే మొహరించిన పోలీసులు, డ్రోన్ కెమెరాలు ఎగురవేసి, భయభ్రాంతులకు గురి చేశారన్నారన్నారు. తత్కారణంగా అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేయకుండా, బాస్ జెండా ఆవిష్కరణ చేయకుండా వెనుదిరగాల్సి వచ్చిందన్నారు. దీంతో మదనపల్లె టౌన్ లో బాస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు, బాస్ జెండాల ఆవిష్కరణ ఆగిపోయిందని చెప్పారు. ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తే, రాబోయే జనవరి 26న, ప్రభుత్వంతో తాడోపేడో తేల్చుకునేందుకు కార్యాచరణ సిద్ధం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బాస్ నాయకులు ముత్యాల మోహన్, నీరుగట్టి రమణ, సొన్నికంటి రెడ్డెప్ప, జి.వి. రమణ, గంగాధర్, శశిధర్, రెడ్డిప్రసాద్, కృష్ణ, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

కడప కలెక్టరేట్‌లో క్రిస్మస్ వేడుకలు..

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : కడప కలెక్టరేట్ నందు మైనారిటీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ప్రభుత్వ విప్, కడప ఎమ్మెల్యే రెడ్డెప్పగారి మాధవి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రైస్తవ సోదరులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రభుత్వపరంగా క్రైస్తవులకు అందాల్సిన ప్రతి సంక్షేమ పథకాన్ని సకాలంలో అందజేస్తామని భరోసా ఇచ్చారు. కూటమి ప్రభుత్వం ఇప్పటికే పాస్టర్లకు గౌరవ వేతనం ప్రకటించిన విషయాన్ని గుర్తుచేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన క్రైస్తవ మత పెద్దలకు, దైవజనులకు, ప్రభుత్వ అధికారులకు మరియు విశ్వాసులందరికీ ఈ సందర్భంగా మాధవి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు.

బాల్య వివాహ నిషేధ అధికారులకు శిక్షణ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : వైఎస్ఆర్ కడప జిల్లాలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బాల్య వివాహ నిషేధ అధికారులు (సీడీపీఓలు మరియు సూపర్‌వైజర్లు)కు ఒక రోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ శిక్షణ “బాల్య వివాహ ముక్త భారత్” అభియాన్‌లో భాగంగా 100 రోజుల చర్యల ప్రణాళికను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేయబడింది. శిక్షణలో పాల్గొన్న అధికారులు పీసీఎంఏ-2006 (బాల్య వివాహ నిషేధ చట్టం, 2006),ఏపీపీసీఎంఆర్-2023 (ఆంధ్రప్రదేశ్ బాల్య వివాహ నిషేధ నియమాలు, 2023) ప్రకారం తమ పాత్రలు,బాధ్యతలపై లోతైన అవగాహన పొందారు.

స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్‌కు ఘన సన్మానం

విశాలాంధ్ర-కడప కార్పొరేషన్ : కడప జిల్లా బీసీ భవన్ నందు శనివారం స్టేట్ సివిల్ సప్లై డైరెక్టర్ చిట్టి బోయిన సుబ్బరాయుడు యాదవ్‌కు, రిమ్స్ డైరెక్టర్ పార్వతికి కడప యాదవ్ నాయకులు సంఘ పెద్దలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సుబ్బరాయుడు యాదవ్ కు మీరు సమసిత స్థానం కల్పించినందుకు కడప ఎమ్మెల్యే కు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, యువ నాయకులు మంత్రి లోకేష్ బాబుకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపినారు టిడిపి పార్టీకి బీసీలలో పట్టు ఉన్నటువంటి నాయకుడిని ఎన్నుకున్నందుకు ప్రత్యేక ధన్యవాదాలు యాదవులందరం చంద్రబాబు నాయుడుకి కడప ఎమ్మెల్యే మాధవి రెడ్డికి ఎల్లవేళలా పార్టీకి సేవ చేస్తూ పార్టీనీ మరింత ముందుకు తీసుకపోవటానికి మేమంతా పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో. జిల్లా నలుమూలల నుండి వచ్చిన యాదవ కులస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

నేడు ఘనంగా మాజీ సీఎం జగన్ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : నేడు ఘనంగా రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జన్మదిన వేడుకలను నిర్వహిస్తున్నట్లు కమలాపురం వైఎస్ఆర్సిపి యువజన విభాగం అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి ఓ ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాజీ సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని స్థానిక ఊటుకూరు వైయస్సార్ సర్కిల్‌లో భారీ కేక్ కటింగ్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామన్నారు.కావున మండలంలోనీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొని విజయవంతం చేయాలని వారు పేర్కొన్నారు.

ఏ ఎల్ స్టూడియోను సందర్శించిన మేయర్ పాక

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : కడప నగరంలోని నాగరాజుపేట (అరుణాచల హాస్పిటల్ ప్రక్కన)నందు చింతకొమ్మదిన్నె మండల వైయస్సార్సీపి నాయకుడు బుసిరెడ్డి నీలకంఠారెడ్డి అల్లుడు అజయ్ కుమార్ రెడ్డి ఇటీవల నూతనంగా ప్రారంభించిన ఏ ఎల్ స్టూడియోను కడప నగర మేయర్ పాకా సురేష్ బాబు డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి రాష్ట్ర వైఎస్సార్సీపీ ఎస్సీ సెల్ వర్కింగ్ ప్రెసిడెంట్ పులి, సునీల్ కుమార్ సందర్శించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కడప జిల్లా మరియూ నగర వాసులకు అత్యాధునిక టెక్నాలజీతో ఏఎల్ స్టూడియోను ప్రారంభించడం మంచి శుభ పరిణామన్నారు. అనంతరం నూతన మేయర్ గా ఎన్నికైన పాకా సురేష్ కుమార్ నీలకంఠ రెడ్డి బంధువులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి యువజన విభాగ అధ్యక్షుడు గజ్జల ఈశ్వర్ రెడ్డి నాయకులు నారాయణరెడ్డి, రమణారెడ్డి, సుధాకర్, సూరి తదితరులు పాల్గొన్నారు.

ధ్యానం ఒక యోగం

- నేడు ప్రపంచ ధ్యాన దినోత్సవం

విశాలాంధ్ర-పులివెందుల: ప్రకృతి అందాల మధ్య ఉదయపు వెలుగుల్లో ప్రశాంత వాతావరణం. పచ్చని చెట్ల మధ్య ఓపెన్ గ్రౌండ్లో వివిధ వయసుల పురుషులు, మహిళలు, యువత పద్మాసనంలో కూర్చుని కళ్లు మూసుకుని ధ్యానంలో లీనమై ఉన్న దృశ్యం. ఆకాశం నీలంగా మెరిసిపోతూ, మృదువైన సూర్యకాంతి వారి ముఖాలపై ప్రశాంతతను ప్రతిబింబిస్తోంది. నేపథ్యంలో ధ్యానం గురించి తెలుసు కుందాం భౌతిక విజయాల వెనుక పరుగులు తీస్తున్న ఆధునిక జీవనంలో మనిషి అంతరంగ శాంతిని కోల్పోతున్నాడు. అటువంటి వేళ ధ్యానం మనస్సుకు ఊరట కలిగించే శాశ్వత మార్గంగా మారింది. ఈ నేపథ్యంలో ప్రతి సంవత్సరం డిసెంబర్ 21న ప్రపంచ ధ్యాన దినోత్సవంను ప్రపంచవ్యాప్తంగా నిర్వహిస్తున్నారు. ధ్యానం అనేది నిశ్శబ్దంలో కూర్చోవడం మాత్రమే కాదు మనసుతో మనసే మాట్లాడుకునే సాధన. క్షణకాలం ధ్యానం చేస్తేనే ఆలోచనల అలజడి తగ్గి, ఏకాగ్రత పెరుగుతుంది. ఒత్తిడి, ఆందోళన, భయం వంటి సమస్యలను దూరం చేసే శక్తి ధ్యానానికి ఉందని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. ఆధునిక వైద్య పరిశోధనలు కూడా ధ్యాన ప్రయోజనాలను ధృవీకరిస్తున్నాయి. రక్తపోటు నియంత్రణ, హృదయ ఆరోగ్యం మెరుగుదల, నిద్ర సమస్యల తగ్గుదల వంటి ఫలితాలు ధ్యానం ద్వారా సాధ్యమవుతాయని అధ్యయనాలు చెబుతున్నాయి. అందుకే ధ్యానం ఇప్పుడు జీవనశైలిలో భాగంగా మారుతోంది. మనిషి రోజంతా ప్రపంచంతో మాట్లాడతాడు కానీ తనతో తాను మాట్లాడుకునే సమయం ఎంత..ఆ ఒక్క క్షణమే ధ్యానం. ఆ క్షణంలోనే మనస్సు ప్రశాంతతను పొందుతుంది. రోజుకు కొన్ని నిమిషాలు మనసుకు ఇచ్చే ఈ విరామమే జీవితాన్ని సరైన దిశలో నడిపిస్తుంది. ప్రపంచ ధ్యాన దినోత్సవం సందర్భంగా ప్రతి ఒక్కరూ ధ్యానాన్ని అలవర్చుకుని, ఆరోగ్యకరమైన ఆలోచనలతో ప్రశాంత జీవితం వైపు అడుగులు వేయాలని నిపుణులు పిలుపునిస్తున్నారు. వేగవంతమైన జీవనశైలి, పెరుగుతున్న ఒత్తిడుల మధ్య మానసిక ప్రశాంతతకు మార్గం చూపుతున్న ధ్యానానికి ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. ధ్యానం ద్వారా మనస్సు ప్రశాంతతను పొందడమే కాకుండా, ఏకాగ్రత పెరుగుతుంది. రోజువారీ జీవితంలో ఎదురయ్యే ఆందోళన, ఒత్తిడి వంటి సమస్యలను అధిగమించేందుకు ధ్యానం దోహదపడుతుందని నిపుణులు సూచిస్తున్నారు. కేవలం ఆధ్యాత్మిక సాధనగానే కాకుండా, ఆరోగ్య పరిరక్షణకు కూడా ధ్యానం కీలకమని పరిశోధనలు వెల్లడిస్తున్నాయి. చిన్నారుల నుంచి వృద్ధుల వరకు అందరూ ధ్యానాన్ని అలవర్చుకుంటే ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు పడతాయని వైద్య నిపుణులు అభిప్రాయపడు తున్నారు.రోజుకు కనీసం కొన్ని నిమిషాలైనా ధ్యానం చేయడం ద్వారా మానసిక స్థైర్యం పెరిగి, జీవన నాణ్యత మెరుగవుతుందని వారు పేర్కొంటున్నారు.

మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టం స్ఫూర్తిని రద్దుచేసి ఆ స్థానంలో

జిరాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని రద్దు చేయాలి

విశాలాంధ్ర-సిద్దవటం : మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం స్ఫూర్తిని రద్దుచేసి ఆ స్థానంలో జిరాంజీ పేరుతో తెచ్చిన చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి అన్వేష్ జిల్లా సహాయ కార్యదర్శి సురేష్ బాబు డిమాండ్ చేశారు. శనివారం ఉదయం సిద్ధవటం ఉప తాసిల్దారు మాధవిలతకు వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వి అన్వేష్ జిల్లా కార్యదర్శి సురేష్ బాబు మాట్లాడుతూ 2005లో మహాత్మా గాంధీ పేరుతో వచ్చిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దుచేసి ఆ స్థానంలో కోట్ల మందికి హామీ లేకుండా గ్యారెంటీ అనే అంశాన్ని కాలరాసి, జాతిపిత మహాత్మా గాంధీ పేరు స్థానంలో జి రాంజీ పేరుతో తెచ్చిన నూతన చట్టం వల్ల 20 కోట్ల మంది గ్రామీణ పేదలకు తీవ్రమైన నష్టం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. 2005 మహాత్మా గాంధీ పేరు మీద ఉన్న చట్టాన్ని యధా విధంగా అమలు చేసి ఆ చట్టాన్ని మరింత బలం చేస్తూ కుటుంబానికి రెండు వందల రోజులు పని కేంద్ర బడ్జెట్లో రెండున్నర లక్షల కోట్లు కేటాయించాలని నూతనంగా తెచ్చిన జి రాంజీ చట్టాన్ని రద్దు చేయాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో చలపతి, రమణ, ఓబుల ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

బ్రహ్మంగారి గోవింద మాంబ మాస కళ్యాణ మహోత్సవానికి విరాళం

విశాలాంధ్ర- బ్రహ్మంగారి మఠం : వీరబ్రహ్మేంద్ర స్వామి వారి ఆలయంలో జరిగే మాస కళ్యాణ మహోత్సవానికి తాడిపత్రి వాస్తవ్యులు రాయంకి చంద్రశేఖర్ నాయుడు ఆయన సతీమణి లక్ష్మి శోభ వారి కుటుంబ సభ్యులు ఆలయంలో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి గోవింద మాంబ మాస కల్యాణ మహోత్సవానికి విరాళాలను 100116 రూపాయలు ఆలయ సిబ్బందికి చెక్కును అందజేశారు. వారికి ప్రత్యేకంగా ఆలయ మర్యాదలతో బ్రహ్మంగారి ప్రత్యేక దర్శనం చేయించి తీర్థ ప్రసాదాలను ఆలయ అర్చకులు అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

యువత మేలుకో - చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో

పోస్టర్లను విడుదల చేసిన బద్వేలు అర్బన్ సీఐ లింగప్ప

విశాలాంధ్ర - బద్వేలు : రాష్ట్రవ్యాప్తంగా యువతలో వేగంగా పెరుగుతున్న మాదక ద్రవ్యాల వినియోగం, గుట్కా-గంజాయి-మద్యం వంటి చెడు వ్యసనాల ప్రభావాన్ని అరికట్టేందుకు ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి ఒక సమగ్ర అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించింది. "హలో యువత మేలుకో - చెడు వ్యసనాల నుండి నిన్ను నువ్వు కాపాడుకో పేరుతో రూపొందించిన వాల్‌పోస్టర్‌ను బద్వేలు అర్బన్ సీఐ లింగప్ప సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు వీరశేఖర్, బాలు, ఎఐవైయఫ్ జిల్లా అధ్యక్షులు ప్రభాకర్, సిపిఐ ఏరియా కార్యదర్శి పిడుగు మస్తాన్ శనివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.'ప్రతి రోజూ నమోదు అయ్యే కేసుల్లో పెద్ద సంఖ్య యువతలో వ్యసనాలకు సంబంధించినవే డ్రగ్స్, గుట్కా, మద్యం వంటి ఉపద్రవాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాదువిద్యను, ఉపాధిని, భవిష్యత్తును, కుటుంబ శాంతిని పూర్తిగా నాశనం చేస్తున్నాయన్నారు. కుటుంబం-పాఠశాల-పోలీసులు-సమాజం కలిసి పనిచేస్తేనే వ్యసనాలకు అడ్డుకట్ట వేయగలం" అని తెలిపారు. సమాజం జాగ్రత్తగా నిలబడితేనే యువతకు ఆరోగ్యకరమైన భవిష్యత్తు నిర్మాణం సాధ్యం అవుతుందన్నారు. అందుకే ఆటలు, క్రీడలు, పుస్తకాలు, కళలు, సేవా కార్యక్రమాలు వంటి సానుకూల దారుల్లో యువతను నడిపించేందుకు మా ఉద్యమం కొనసాగుతుంది" అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ పట్టణ అధ్యక్షులు మునిరత్నం, జిల్లా సమితి సభ్యులు సుజన్ ఏఐఎస్ఎఫ్ నాయకులు రమణ,చందు, ప్రశాంత్, తరుణ్ పాల్గొన్నారు.

వ్యవస్థాపక అవకాశాలపై వ్యాసరచన పోటీలు

విశాలాంధ్ర-పులివెందుల: స్థానిక ఆహార విజ్ఞాన శాస్త్ర సాంకేతిక కళాశాలలో "స్వచ్ఛ ఆంధ్ర" కార్యక్రమంలో భాగంగా పర్యావరణ రంగంలో స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలు" అనే అంశం మీద శనివారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. జాతీయ సేవా పథకము కార్యక్రమ అధికారి డాక్టర్ జయమ్మ మాట్లాడుతూ ప్రతినెల మూడవ శనివారం ఈ స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం కళాశాల తరపున నిర్వహిస్తున్నామన్నారు. వ్యర్థాల నిర్వహణ, సేంద్రీయ వ్యవసాయ ఉత్పత్తులు, నీటి సంరక్షణ, నిర్వహణ, పునరుత్పాదక ఇంధనం వంటి స్వయం ఉపాధి మరియు వ్యవస్థాపక అవకాశాలపై వివరించారు. కార్యక్రమం సందర్భంగా విద్యార్థులకు "పర్యావరణ సమస్యలకు పరిష్కారాలు, కార్యక్రమంలో అధ్యాపకుడు డాక్టర్ సాయి శ్రీనివాస్, కళాశాల ఎన్.ఎస్.ఎస్ విద్యార్థి వాలంటీర్లు పాల్గొన్నారు.

పులివెందులలో జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందుల పట్టణంలోని జయమ్మపార్కులో శనివారం నూర్‌బాషా సంఘం అధ్యక్షులు రసూల్ ఆధ్వర్యంలో వైసిపి అధినేత జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముస్లిం మైనార్టీ పెద్దలతో ప్రార్థనలు నిర్వహించారు. అలాగే ఓటు రసూల్ నేతృత్వంలో భోజనాలు ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప, మాపీరా, నారాయణస్వామి, రాష్ట్ర గిరిజన ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు మోట రాజశేఖర్, దేరంగుల చంద్రమౌళి, నాగరాజు, వైసిపి నాయకులు, ముస్లిం మైనార్టీ పెద్దలు పాల్గొన్నారు.

ఉపాధిహామీ పథకంలో మార్పులను వ్యతిరేకిస్తూ

కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళనను జయప్రదం చేయండి

విశాలాంధ్ర-కడప రూరల్ : మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి కేంద్రం చేస్తున్న సవరణలకు వ్యతిరేకంగా వామపక్ష పార్టీలు చేపట్టిన రాష్ట్రవ్యాపిత ఆందోళనలో భాగంగా ఈనెల 22న కడప కలెక్టరేట్ వద్ద ఆందోళన జయప్రదం చేయాలని శనివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి గాలి చంద్ర, సిపిఎం నగర కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి, రమణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సి సుబ్రహ్మణ్యం అన్వేష్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టబద్ధ హక్కుగా ఉన్న ఈ పథకాన్ని రద్దు చేసేందుకు కేంద్రం చేస్తున్న కుట్రలను వామపక్షాలు తీవ్రంగా ఖండిస్తున్నాయి. యుపిఎ ప్రభుత్వంపై ఆనాడు వామపక్షాలు తీసుకువచ్చిన ఒత్తిడి ఫలితంగా రూపుదిద్దుకున్న మహాత్మాగాంధీ గ్రామీణ ఉపాధిహామీ చట్టం మౌలిక స్వభావం కేంద్ర ప్రభుత్వం మారుస్తున్నది. వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్ ర్ అండ్ అజీవిక మిషన్ (విబి-జి రాం జి) పేరుతో ఉపాధిహామీ పథకానికి "రాంరాం" పలకనున్నది. పని హక్కుగా ఉన్న పాత చట్టాన్ని మార్చి ఇదొక సాధారణ పథకంగా అమలు చేయనున్నారు. ఇప్పటి వరకు వ్యవసాయ కార్మికులకు డిమాండ్ను బట్టి ఉపాధి కల్పించే విధానాన్ని మార్చివేసి అవసరాన్ని (సప్లయిని) బట్టి పనులు పెట్టడం అంటే ఈ పథకం మౌలిక స్వభావాన్ని నిర్వీర్యం చేయడమే. పనిదినాలు 100 నుండి 125 రోజులకు పెంచనున్నట్లు చెప్పడం ప్రజలను మభ్యపెట్టేందుకే. ఉపాధి కార్డులను హేతుబద్ధీకరిస్తున్నామన్న పేరుతో పెద్ద సంఖ్యలో గ్రామీణ కుటుంబాలను మినహాయిస్తున్నారు. ఇప్పటికే యంత్రాలు కేటాయించి కూలీల డిమాండ్ తగ్గించారు. వ్యవసాయ పనులు రద్దీగా ఉండే సమయాలలో 60 రోజుల ఉపాధిని నిలుపుదల చేయడం వలన అత్యంత అవసరమైన సమయాలలో గ్రామీణ కార్మికులకు పని నిరాకరించబడుతుంది. తద్వారా వారిని భూస్వాములపై ఆధారపడేలా చేయడం గర్హనీయం అన్నారు.యంజిఎస్ఆర్ఆజిఎగా ఉన్న ఈ పథకం పేరును మార్చడం మహాత్ముడిని అవమానించడమే.ఉపాధి హామీ పథకం అమలులో కీలకమైన రాష్ట్రాల భాగస్వామ్యం కొత్త బిల్లు వల్ల నామమాత్రంగా మారుతుంది. మరోవైపు 10 నుండి 40 శాతానికి రాష్ట్రాలపై భారం పెంచారు. ఈ పథకం అమలుకు ఇప్పటి వరకు కేంద్రం ఇస్తున్న 90% నిధులను 60 శాతానికి తగ్గించి రాష్ట్రాలపై వేల కోట్ల అదనపు భారం వేస్తున్నారు. మన రాష్ట్రంపై ఏటా సుమారు నాలుగు వేలకోట్లు అదనపు భారం పడనుంది. మోడీ ప్రభుత్వానికి కీలక మద్దతుగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కొత్త ఉపాధి బిల్లును ఉపసంహరించుకునేటట్లు కేంద్రంపై ఒత్తిడి తేవాలని వామపక్షాలు కోరుతున్నాయి అన్నారు.డిసెంబర్ 22న కడప కలెక్టరేట్ వద్ద జరుగు ఆందోళన జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.

మహిళా ఆర్థిక స్వావలంబనకు భారతి సిమెంట్ నిరంతరం కృషి

ఈ ప్రాంత అభ్యున్నతికి భారతి సిమెంట్ కట్టుబడి ఉంది - భారతి సిమెంట్ సిఎస్ఆర్ హెడ్ నితీశ్వర్ కుమార్

తిప్పలూరు అభివృద్ధికి భారతి సిమెంట్ విశేష కృషి -మాజీ వ్యవసాయ సలహాదారులు అంబటి క్రిష్ణారెడ్డి

టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం -భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్ పి.భార్గవ్ రెడ్డి

విశాలాంధ్ర-యర్రగుంట్ల : మహిళల ఆర్థిక స్వావలంబన, మహిళా సాధికారతకు భారతి సిమెంట్ నిరంతరం కృషి చేస్తుందని.. అందులో భాగంగానే 120 మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ ఇప్పించామని భారతి సిమెంట్ చీఫ్ మేనేజర్,ఐ.ఆర్ అండ్ పి.ఆర్. హెచ్.ఓ.డి. పేర్ల భార్గవ్ రెడ్డి అన్నారు. మండల పరిధిలోని తిప్పలూరు ఆర్బీకేలో భారతి సిమెంట్ సీ.ఎస్.ఆర్ ఆర్థిక సహకారంతో పెయిడ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమానికి పెయిడ్ సంస్థ అధ్యక్షులు కె. నాగేశ్వర్ రెడ్డి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన భార్గవ్ రెడ్డి మాట్లాడుతూ భారతి సిమెంట్ కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ క్రింద ఫ్యాక్టరీ పరిసర ప్రాంతాలలో అనేక అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కుట్టు శిక్షణ కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసుకున్న మహిళలను అభినందించారు. త్వరలోనే మహిళల కోసం మరికొన్ని కార్యక్రమాలకు కూడా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని వెల్లడించారు. విశిష్ట అతిథి, భారతి సిమెంట్ సిఎస్ఆర్ హెడ్ నితీశ్వర్ కుమార్ మాట్లాడుతూ భారతి సిమెంట్ సిఎస్ఆర్ సహకారంతో,పెయిడ్ ఎన్జీఓ ఆధ్వర్యంలో 100 రోజుల క్షయ వ్యాధి నిర్మూలన ప్రచారంలో భాగంగా ఉచిత వైద్య శిబిరంతో పాటు ఉచితంగా గళ్ళ,రక్త పరీక్షలు నిర్వహించామని చెప్పారు. ఈ ప్రాంత అభివృద్ధికి భారతి సిమెంట్ కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందినప్పుడే భారతదేశం కూడా అభివృద్ధి పథంలో పయనిస్తుందని అన్నారు. నేర్చుకున్న కుట్టు శిక్షణను కొనసాగించి ఆర్థికంగా కుటుంబానికి చేదోడు వాదోడుగా నిలవాలని మహిళలకు సూచించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ వ్యవసాయ సలహాదారులు అంబటి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తిప్పలూరు అభివృద్ధికి భారతి సిమెంట్ యాజమాన్యం చేస్తున్న కృషిని ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులోనూ ఇదే విధంగా సహాయ సహకారాలు అందించాలని కోరారు. తాను కూడా తమ శక్తి మేరకు ఈ ప్రాంత అభివృద్ధికి సొంత నిధులను ఖర్చు చేస్తున్నట్లు వివరించారు. అనంతరం శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు అతిథులు సర్టిఫికెట్లను ప్రధానం చేశారు. అతిథులకు శాలువా కప్పి, పూలమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పెయిడ్ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షులు కె. నాగేశ్వర్ రెడ్డి, భారతి సిమెంట్ సి.ఎస్.ఆర్ వింగ్ డి.మదన్ రెడ్డి, పెయిడ్ సంస్థ డైరెక్టర్ మన్యం చలపతి రావు, అడ్వైజర్ చిగిచర్ల రవీంద్రారెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ సిహెచ్. విజయ భాస్కర రావు, సూపర్వైజర్ ఆదినారాయణ రెడ్డి, టైలరింగ్ శిక్షకురాలు ఈశ్వరమ్మ, మొబిలైజర్ రామ తులసి, కుట్టు శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలు పాల్గొన్నారు.

పోలియోను నిర్మూలిద్దాం- ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందిద్దాం

విశాలాంధ్ర-పులివెందుల: పల్స్ పోలియో అనేది భారతదేశంలో పోలియో మైలిటిస్‌ను నిర్మూలించడానికి భారత ప్రభుత్వం స్థాపించిన ఒక రోగనిరోధక ప్రచారం. 1988లో ప్రపంచ ఆరోగ్య అసెంబ్లీ తీర్మానం తర్వాత 1988లో పోలియో నిర్మూలనకు ప్రపంచ చొరవతో పల్స్ పోలియో ప్రారంభించబడింది, 1995లో భారతదేశంలో పల్స్ పోలియో ఇమ్యునైజేషన్ కార్యక్రమం ప్రారంభించబడింది. అందువల్ల పోలియోతో పోరాడటానికి ప్రతి సంవత్సరం ఐదు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న పిల్లలందరికీ టీకాలు వేయడం జరుగుతుంది. బాల్య టీకాలు ఆధునిక వైద్యశాస్త్రం సాధించిన గొప్ప విజయాలలో ఒకటి. నిజానికి, టీకాలు వేసిన పిల్లలకు తల్లిదండ్రులు ఇకపై తమ బిడ్డ మరణం లేదా కోరింత దగ్గు, పోలియో, డిఫ్తీరియా, హెపటైటిస్ లేదా ఇతర ఇన్ఫెక్షన్ల వల్ల వైకల్యం గురించి ఆందోళన చెందాల్సిన అవసరం లేకుండా పోయింది. రాష్ట్రవ్యాప్తంగా ఆదివారం పోలియో కార్యక్రమం జరుగనుంది.జరుగుతోంది. ఈ సందర్భంగా ఐదేళ్ల లోపు చిన్నారులందరికీ పోలియో చుక్కలు వేయనున్నారు. ఇప్పటికే అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు, అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామీణ ఆరోగ్య ఉపకేంద్రాల పరిధిలో అర్హులైన చిన్నారులను గుర్తించి ఏర్పాట్లు పూర్తి చేశాయి. పోలియో వంటి ప్రాణాంతక వ్యాధిని పూర్తిగా నిర్మూలించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తోంది. ఒక్కసారి వచ్చిన పోలియో వ్యాధి జీవితాంతం వికలాంగతకు దారితీసే ప్రమాదం ఉండటంతో, పోలియో చుక్కలు చిన్నారులకు రక్షణ కవచంలా పనిచేస్తాయి. పోలియో వైరస్ నుంచి చిన్నారులకు సంపూర్ణ రక్షణ శాశ్వత వికలాంగతను నివారించే అవకాశం శరీర రోగనిరోధక శక్తి పెరుగుదల భవిష్యత్ తరాలకు ఆరోగ్యకరమైన జీవితాన్ని ప్రసాదిస్తుంది. జలుబు, జ్వరం ఉన్నా కూడా పోలియో చుక్కలు వేయించవచ్చు ఇప్పటికే చుక్కలు వేసినా మళ్లీ వేయించాల్సిందే సమీపంలోని పోలియో కేంద్రానికి తప్పకుండా తీసుకువెళ్లాలి. కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రుడు బాధ్యతగా పాల్గొని తమ పిల్లలకు పోలియో చుక్కలు వేయించడం ద్వారా రాష్ట్రాన్ని పోలియో రహితంగా నిలబెట్టేందుకు సహకరించాలని వైద్య ఆరోగ్య శాఖ అధికారులు పిలుపునిచ్చారు

పరిశుభ్రతతోనే ఆరోగ్యం, ఆయుస్సు

ప్రిన్సిపల్ ప్రియా జ్యోతి మోడీ



విశాలాంధ్ర -మైలవరం : వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతతో ఆరోగ్యం మరియు ఆయుస్సుతో ఉండవచ్చునని గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ ప్రియ జ్యోతి మోడీ పేర్కొన్నారు. శనివారం ఉదయం మైలవరం లోని గురుకుల పాఠశాల విద్యార్థినిలకు సారా కార్యక్రమంలో భాగంగా ముస్తాబు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రియ జ్యోతి మోడీ మాట్లాడుతూ శుభ్రతే ఆరోగ్యం-ఆరోగ్యమే ఆయుస్సు అనే నినాదంతో విద్యార్థినీలకు వ్యక్తిగత పరిశుభ్రత, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం ,పరిసరాల పరిశుభ్రత పట్ల ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి,అపరిచిత వ్యక్తులతో ఎలా వ్యవహరించాలో మొదలగు విషయాలపై అవగాహన కల్పించి స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. ముస్తాబు కార్యక్రమునకు సంబంధించి పరిశుభ్రతను పాటిస్తూ శుభ్రంగా ఉన్న విద్యార్థినిలకు తరగతికి ఒకరిని చొప్పున మొత్తం ఆరుగురు విద్యార్థినీలను స్టార్లుగా గుర్తించి వారిని అభినందించారు. అనంతరం ప్రతి తరగతి గదిని క్షుణంగా పరిశీలించి విద్యార్థినిలకు, సిబ్బందికి తగిన సలహాలు,సూచనలు ఇచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది మరియు విద్యార్థినిలు పాల్గొన్నారు.

హరిత ఉపాధిపై అవగాహన



విశాలాంధ్ర-పులివెందుల: పట్టణ పరిధిలోని రోటరీపురం వద్ద మురుగనీటి శుద్ధిజలకర్మాగారం వద్ద ద్రవ్య వ్యర్థ నిర్వహణ, హరిత ఉపాధిపై శనివారం అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. శానిటేషన్ కార్మికులు, వ్యర్థ సేకరించేవారికి ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించారు. మురుగునీటి ప్రాసెసింగ్, నిర్వహణను ప్రత్యక్షంగా చూపించారు .భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం కొనసాగిస్తామని ప్రజల పూర్తి సహకారం అందించాలని ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనరు రాముడు కోరారు. కార్యక్రమంలో రెవెన్యూ డివిషనల్ అధికారి చిన్నయ్య, మునిసిపల్ చైర్మన్ డా వి వర ప్రసాద్, వైస్ చైర్మన్ ఎస్ హాఫీజుల్లా, కౌన్సిలర్లు పార్నపల్లి కిషోర్,కోడి రమణ,రాజశేఖర్ రెడ్డి,కో ఆప్షన్ మెంబర్ చంద్ర మౌళి, రాష్ట్ర హజ్ కమిటీ మెంబర్ మహబూబ్ భాష, జిల్లా గ్రంథాలయ చైర్మన్ భాను ప్రకాష్, పురపాలక పారిశుధ్య సిబ్బంది పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత

విశాలాంధ్ర-వేంపల్లి: ప్రభుత్వ ఆదేశానుసారముగా "స్వచ్ఛ్ ఆంధ్ర-స్వర్ణాంధ్ర "కార్యక్రమంలో భాగంగా ఈరోజు "పర్యావరణం ద్వారా కలిగే అవకాశములు "అంశం మీద ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ వివేకానంద ప్రభుత్వ కళాశాలలో కార్యక్రమాలు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపల్ శ్రీ.ఎస్. నాగేంద్ర తెలియచేశారు .ఈ సందర్భంగా మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణకు మన సమీపంలో లభించే వ్యర్థాలను గుర్తించి, వాటిని ఉపయోగించి పున ప్రక్రియను జరిగించి, వ్యర్థాల ద్వారా కలిగే కాలుష్యాన్ని నివారిస్తూ క్రొత్త వస్తువులను చేయగలిగినప్పుడు పర్యావరణ సమతుల్యత ఏర్పడుతుందని, ఈ దిశగా మనమందరం ఆలోచించాలని తెలియజేశారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ ఎం ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో కళాశాలలో పరిశుభ్రత కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగినది. పర్యావరణం మీద విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టులను పరిశీలించి బహుమతులు అందజేయడం జరిగినది. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. కే. సతీష్, డాక్టర్ సి .మల్లేశ్వరమ్మ ,డాక్టర్. ఎల్. నాగలక్ష్మి దేవి , డాక్టర్. మాధవరావు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

బ్రిడ్జి పనులను పరిశీలించిన మాజీ ఎమ్మెల్సీ

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : మండల కేంద్రంలోని బిఎస్ఎన్ఎల్ కార్యాలయం సమీపంలోని శ్రీవెంకయ్యస్వామి ఆలయం ఎదురుగా ఉన్న గుంజన పై 5 కోట్ల 70 లక్షల రూపాయలతో నిర్మిస్తున్న బ్రిడ్జి పనులను శనివారం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి మాజీ ఎమ్మెల్సీ బత్యాల చంగల్ క్షేత్రస్థాయిలో బ్రిడ్జి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిడ్జి నిర్మాణం కొరకు నిధులు మంజూరు కోసం ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకుపోయి చాలా కష్టపడ్డామన్నారు. బ్రిడ్జి పనులు పూర్తి అయితే గుంజన ఇవతల వైపు ఉన్న గుర్రప్ప ఎస్టీ కాలనీ వాసులకు,భూములు ఉన్న రైతులకు ఇబ్బందులు తొలగి పోతాయన్నారు. బత్యాల వెంట తెలుగుదేశంపార్టీ నాయకులు పోతురాజు నవీన్,నార్జాల హేమరాజ్, శ్రీకారం శివయ్య, మనోహర్, సుమన్, మల్లిఖార్జున, సాగర్ తదితరులు పాల్గొన్నారు.

చిలమకూరు పాఠశాలలో ముస్తాబు

విశాలాంధ్ర- ఎర్రగుంట్ల : మండల పరిధిలోని చిలమకూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ముస్తాబు కార్యక్రమం జరిగింది. ముస్తాబు పై ఎంపీడీవో వెంకటరమణయ్య వివరించడంతో పాటు స్వర్ణాంధ్ర, స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమాన్ని కూడా నిర్వహించారు. గ్రామ సర్పంచు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు, సచివాలయ సిబ్బంది, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

నిండు జీవితానికి రెండు చుక్కలు

విశాలాంధ్ర - వేముల : డిసెంబర్ 21 (ఆదివారం) చేపట్టే పోలియో చుక్కలు కార్యక్రమంనకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారులు డా.శరణ్య, అఫ్రీన్‌లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పీహెచ్‌సీ పరిధిలో 32 పీపీఐ కేంద్రాలు, హై రిస్క్ ప్రాంతాల్లో ఒక మొబైల్ వాహనం ద్వారా 2495 మంది చిన్నారులకు పోలియో చుక్కలు వేయడానికి ఏర్పాట్లు చేయడం జరిగింది. కనుక అప్పుడే పుట్టిన బిడ్డ నుండి 5 సంవత్సరాల లోపు పిల్లలు అందరికి వారి తల్లి దండ్రులు పోలియో చుక్కలు తప్పనిసరిగా వేయించుకోవాలి, పోలియో చుక్కలు కేంద్రానికి వచ్చి పోలియో చుక్కలు వేయించుకోని పిల్లలను గృహ దర్శనంలో గుర్తించి వారికి కూడా సిబ్బంది ద్వారా పోలియో చుక్కలు వేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, ప్రజా ప్రతినిధులు, అధికారులు సహకరించి విజయవంతం చేయాలని కోరారు.

స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

విశాలాంధ్ర -గోపవరం : స్వర్ణ ఆంధ్ర స్వచ్ఛ ఆంధ్రలో భాగంగా గోపవరం గ్రామ పంచాయతీలో మండల స్థాయి అధికారుల, ప్రజా ప్రతినిధులు, ప్రజలు,స్కూల్ విద్యార్థులు సిబ్బంది, అంగన్వాడీ వర్కర్స్, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలు సచివాలయ సిబ్బందితో బ్యానర్ ప్రదర్శిస్తూ స్లోగన్లతో ర్యాలీగా గోపవరం గ్రామము యందు మానవహారం చేసి ప్రతిజ్ఞ ను చేయించారు పరిసరాలు నివాసాల ద్వారా ఉత్పన్నవ య్యే వ్యర్థాలను వనరులుగా ఉపయోగిస్తూ స్వయం ఉపాధి వాణిజ్య అవకాశాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. బేతయపల్లి గ్రామ పంచాయతీలోని పి.పి.కుంట గ్రామములో స్పెషల్ శానిటేషన్ ప్రోగ్రాం చేయించారు.

ఈ-పంట నమోదు చేయించుకోవాలి

విశాలాంధ్ర-తొండూరు: ప్రస్తుతం సాగులో ఉన్న ప్రతి పంటను పంట నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి రాజు తెలిపారు. పంట నమోదు చేయడానికి వీలుగా రైతులు రైతు సేవా కేంద్రాల సిబ్బం దికి సహకరించాలన్నారు. పంట నమోదులో ఎటువంటి అవక తవకలు లేకుండా ఖచ్చితంగా నమోదు చేయాలని సిబ్బందికి సూచించారు. మండల, జిల్లా, డివిజన్ స్థాయి అధికా రులు తనిఖీలు నిర్వహిస్తారని వ్యత్యాసాలు కనిపిస్తే చర్యలు తీసుకుంటా రన్నారు. పంట నమోదు ఆదారంగానే పంట నష్ట పరిహారం, వడ్డీ లేని రుణాలు, పంట బీమా లాంటి పథకాలకు అర్హులవుతారన్నారు. అలాగే రైతులు వేసిన పంటకు క్రాప్ ఇన్సూరెన్స్ కట్టుకోవాలి ఈ నెల 31 గడువు పెంచారని కావున ప్రతి రైతు దీనిని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-పులివెందుల: పులివెందల ఆర్టీసీ డిపోలో శనివారం కార్గో మాసోత్సవాల పోస్టర్ ను డిపో మేనేజర్ ఏ .ప్రేమ్ కుమార్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ కార్గో మాసోత్సవాలను ఈనెల 20 నుంచి జనవరి 19వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఆ మేరకు ప్రచార మాసోత్సవ కరపత్రాలను ప్రదర్శించారు. వినియోగదారుల సౌకర్యార్థం 2021 డిసెంబర్ 01 నుండి ప్రారంభమైన డోర్ డెలివరీ సేవలు నేటి వరకు విజయవంతంగా కొనసాగుతున్నాయన్నారు. అందులో భాగంగా ఈనెల 20 నుంచి ప్రచార మాసోత్సవాలు నిర్వహిస్తున్నట్లు 84 పట్టణాలకు పది కిలోమీటర్ పరిధిలో 50 కేజీల బరువు గల పార్శిలను కూడా తక్కువ ఖర్చుతో సురక్షితంగా డోర్ డెలివరీ కల్పిస్తామన్నారు. బుక్ చేసిన ప్రతి పార్సిల్లకు బీమా సౌకర్యం ఉందన్నారు. ఈ అవకాశాన్ని ప్రయాణికులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

డాక్టర్ వైద్యనాథ్‌ను సన్మానించిన తులసిరెడ్డి



విశాలాంధ్ర-వేంపల్లి: వేంపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యునిగా పనిచేయుచున్న డాక్టర్ వేమవరం వైద్యనాథ్ ఇటీవల ప్రజా సంకల్ప వేదిక అవినీతి నిరోధక కమిటీ కడప జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియమించబడ్డాడు. ఈ సందర్భంగా రాజ్యసభ మాజీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్య అధికార ప్రతినిధి డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి ,సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్ రెడ్డి, ఉత్తన్న ,తోపిరెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి, సుబ్బారెడ్డి, ఐచర్ రమణ, చిన్నకోట్ల నాగరాజు ,వైద్యనాథను శాలువతో పూల మాలతో ఘనంగా సత్కరించారు.

విధేయతకు పట్టం ఎగ్జిక్యూటివ్ మెంబర్‌గా దాడిశెట్టి సుదర్శన్

విశాలాంధ్ర - రైల్వేకోడూరు : అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి కీలక పదవి లభించింది.కోడూరు మండలం బొజ్జావారిపల్లి గ్రామానికి చెందిన దాడిశెట్టి సుదర్శన్ (సిద్దూ) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ కమిటీ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గా నియమిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు తాడేపల్లి వైయస్సార్ కేంద్ర పార్టీ కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీ అయ్యాయి.సిద్దూ విద్యార్థి దశ నుంచి రాజకీయాలలో క్రియాశీలక భూమిక పోషించారు.ఎన్నో ఒడుదుడుకులు ఎదురైనా ఎదుర్కొని పార్టీలో నిలబడ్డారు.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభివృద్ధికి అహర్నిశలు శ్రమించి పార్టీలో ప్రత్యేక గుర్తింపు సాధించారు.అన్నమయ్య జిల్లా లీగల్ సెల్ కమిటీ మెంబర్ గా నియామకంతో సిద్దూ కు మరింత బాధ్యత పెరిగింది.వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధిష్టానం ఆదేశాల మేరకు మొదట నుండి పార్టీ సిద్ధాంతాలకు కట్టుబడి పనిచేస్తూ దశల వారీగా రాజకీయ ఉన్నత స్థాయి పదవులను సాధించారు.నాకు పదవి రావడానికి కృషి చేసిన,సహకరించిన రాజంపేట పార్లమెంట్ సభ్యులు పెద్దిరెడ్డి వెంకటమిధున్ రెడ్డి కి,మాజీ ఎమ్మెల్యే కొరముట్ల శ్రీనివాసులు కు, మరియు వైసిపి ముఖ్య నాయకులకు అందరికీ సిద్దూ హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేసి అభిమానాన్ని చాటుకున్నారు.

మిట్స్‌లో నేడు నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్‌పై వర్క్‌షాప్



విశాలాంధ్ర- మదనపల్లె:మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్-టు-బి విశ్వవిద్యాలయంలో జాతీయ విద్యా విధానం 2020 (ఎన్ఇపి) నేషనల్ క్రెడిట్ ఫ్రేమ్‌వర్క్ పై ప్రత్యేక ప్రాధాన్యతతో భారతదేశంలో విద్యా సంస్కరణలపై దృష్టి సారించే ఒక రోజు వర్క్‌షాప్‌ను 21న నిర్వహించనునట్లు యూనివర్సిటీ ఉపకులపతి డాక్టర్ సి. యువరాజ్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవలి విధాన సంస్కరణలు, ఉన్నత, వృత్తి విద్యలో వాటి ప్రభావవంతమైన అమలు గురించి ఆంధ్ర ప్రదేశ్ లోని ఇంటర్మీడియట్ అధ్యాపకులకు ఈ వర్క్షాప్ ను నిర్వహించనునట్లు ఆయన అన్నారు. ఈ వర్క్ షాప్ కు ప్రతి ఇంటర్ మీడియట్ అధ్యాపకులు పాల్గొనవచ్చని, ఈ కార్యక్రమం ఆదివారం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని ఆయన అన్నారు. ఉన్నత విద్య మరియు వ ృత్తి విద్యా సంస్థల నుండి ఉపాధ్యాయులు, విద్యావేత్తలు మరియు అధ్యాపక సభ్యులను లక్ష్యంగా చేసుకుని నిర్వహించనున్నట్లు ఆయన న్నారు.

పరిసరాలు పరిశుభ్రత పర్యావరణ పరిరక్షణ భాగస్వాములు కావాలి : ఎంపీడీవో పరమేశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర-గుర్రంకొండ :పిచ్చి మొక్కలు చెత్త వ్యర్థాలను తొలగించడం పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని డిప్యూటీ ఎంపీడీవో శ్రీహరి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నేత ృత్వంలో, ఎమ్మెల్యే కిషోర్ కుమార్ రెడ్డి సూచనల మేరకు ప్రతి నెల మూడో శనివారం జరిగే "స్వఛ ఆంధ్ర స్వరా?ంధ్ర కార్యక్రమం ప్రజా పరిషత్ కార్యాలయం నుండి ప్రవేట్ బస్టాండ్ వరకు ప్రజలకు అవగాహన ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలని పట్టణంలోని చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని ప్రజలు సూచించారు.స్వఛ ఆంధ్ర స్వరా?ంధ్ర" కార్యక్రమం ద్వారా పౌరుల్లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెరుగుతుందని, పరిశుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని శుభ్రతతో పాటు సమాజసేవే లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అందరితో ప్రమాణం చేయించారు.జగదీష్, సెక్రెటరీ నిసార్ అహ్మద్, సెక్రెటరీ బి సంధ్యారాణి , మహిళ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ఆవిష్కరణ



విశాలాంధ్ర- మదనపల్లె:పౌర హక్కుల సంఘం 20వ రాష్ట్ర మహాసభల పోస్టర్స్ ను స్థానిక సిపిఐ ఆఫీసులో అన్నమయ్య చిత్తూరు జిల్లాల ఉమ్మడి జిల్లాల కార్యదర్శి వి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఆనాటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో శ్రీకాకుళం ప్రాంతంలో గిరిజనులు ఆదివాసులు రైతులు తమ హక్కుల కోసం భూమి కోసం భుక్తి కోసం దున్నే వాడికి భూమి కావాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు కావాలని పెద్ద ఎత్తున పోరాటాలు చేశారు. ఈ పోరాటాలను ఆనాటి జలగం వెంగళరావు ప్రభుత్వం క్రూరాతి క్రూరంగా అణచివేసే క్రమంలో ఈ రాజ్య హింసకు వ్యతిరేకంగా ప్రజా ఉద్యమాలకు మద్దతుగా 1973 వ సంవత్సరంలో మేధావులు ప్రజాకవి శ్రీశ్రీ పత్తిపాటి వెంకటేశ్వరరావు నాయకత్వంలో ఆంధ్రప్రదేశ్ పౌర హక్కుల సంఘం ఏర్పడిందన్నారు.ఆపరేషన్ కగార్ పేరుతో ఆపరేషన్ కగార్ అంటే అంతిమ యుద్ధం అని అర్థం అటవీ ప్రాంతంలో ఉన్న ఆదివాసుల్ని నక్సలైట్స్‌ని అతి దారుణంగా పారామిలిటరీ బలగాలతో అడవిని జల్లెడబడుతూ కనబడ్డ వారిని కాల్చి చంపుతూ ఎన్కౌంటర్ అంటున్నారు. ఈ నేపథ్యంలో పౌరహక్కుల సంఘం తన 20వ రాష్ట్ర మహాసభలను తిరుపతిలో స్థానిక సిపిఐ కార్యాలయంలో రెండు రోజులపాటు జనవరి 10 11 తేదీలలో జరుపుకుంటుంది కావున ప్రజలు మేధావులు పెద్ద ఎత్తున పాల్గొని సభలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో అన్నమయ్య చిత్తూరు కార్యకర్తలు సిద్దేశ్వర సాంబ ఎం వి ప్రసాద్ శివయ్య లో పాల్గొన్నారు.

పుట్టిన బిడ్డనుండి ఐదేళ్ల లోపల పిల్లలందరికి పోలియో చుక్కల మందు వేయించాలి.



విశాలాంధ్ర- పీలేరు :పుట్టిన బిడ్డ నుండి ఐదేళ్లలోపు ఉన్న పిల్లలందరికి బాధ్యతగా చుక్కల మందు వేయించాలని ఆదర్శ వికలాంగుల సేవా సమితి అధ్యక్ష కార్యదర్శులు పి. వెంకటాచలపతి కె. వెంకటరమణ తెలిపారు.ఈనెల 21న ఆదివారం జరిగే పల్స్ పోలియో కార్యక్రమంలో ప్రతి పిల్లాడికి చుక్కల మందు వేయించాలని, పోలియో రహితంగా ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని అన్నారు. గ్రామీణ పట్టణ ప్రాంతాల్లోని ఆరోగ్య కేంద్రాలు, సచివాలయాలు, అంగన్వాడీ కేంద్రాలు మొదలగు చోట్ల పోలియో సెంటర్లు ఏర్పాటు చేయనున్నారని, తల్లిదండ్రులు నిండు జీవితానికి రెండు చుక్కలు పోలియోను అంతం చేసే దిశగా పిల్లలందరికి బాధ్యతగా పోలియో చుక్కలు వేయించాలని వారు ఒక ప్రకటనలో తెలిపారు.

క్రీస్తు సందేశం.. లోకానికి మార్గదర్శకం..

జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బి. పద్మజ

విశాలాంధ్ర-కడప కలెక్టరేట్ : లోక రక్షణ కోసమే ఇలలో జన్మించిన క్రీస్తు సందేశాలు సర్వ మానవాళికి మార్గదర్శకం అని.. జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ అధికారి బి. పద్మజ కొనియాడారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్ లోని జిల్లా సమాచార పౌర సంబంధాల శాఖ కార్యాలయంలో డీఐపిఆర్వో బి.పద్మజ అధ్యక్షతన "ముందస్తు క్రిస్మస్ వేడుక" ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. లోకరక్షణ కోసం జన్మించిన యేసుక్రీస్తు లోకాన్ని సన్మార్గంలో నడిపించేందుకు శాంతి సందేశం ఇచ్చారు. శాంతి, ప్రేమ అనేవి మనిషిని మనిషిగా మారుస్తాయని.. తెలిపిన ఆయన.. లోకానికి ఆదర్శం అని గుర్తు చేశారు. ఆ కారుణమయుడి ఆశీర్వాదాలు మనపై ఎల్లప్పుడూ మెండుగా వుంటాయనే విశ్వాసాన్ని వ్యక్తం చేస్తూ.. క్రమశిక్షణ, మంచి గుణగణాలు, సమయ పాలన మనిషి వ్యక్తిత్వాన్ని మరింత ఉన్నతంగా తీర్చి దిదుతాయన్నారు. ఈ క్రిస్మస్ పండుగ అందరి జీవి తాల్లో సంతోషాలను నింపాలని ఆకాంక్షిస్తూ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం డీఐపీఆర్వో పద్మజ.. కొవ్వొత్తుల వెలుగులో క్రిస్మస్ కేకును కత్తిరించి కార్యాలయంలో అధికారులు, సిబ్బందికి పంచి పెట్టారు. ప్రతి ఒక్కరికీ పేరుపేరునా క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసి.. క్రైస్తవ సిబ్బందికి కానుకలను అందించారు. ఈ కార్యక్రమంలో డీఇఇఇ శ్రీనివాసరావు, డిఎల్ పిఆర్వో సునీల్ సాగర్, పిఆర్వో రవికుమార్, ఏపీఎస్ నాగయ్య, సీనియర్ అసిస్టెంట్ మహబూబ్ బాషా, టైపిస్టులు శ్రీవాణి, కేశవర్ధిని, ఆర్.ఏ. ఈశ్వరయ్య, సోహైల్ ఖాన్, టీపీ కృష్ణ హరి, అజ్మతుల్లా, లక్ష్మీపతి, విజయ కుమారి, షాహీనా బేగం, ముంతాజ్ బేగం, సునీత, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సమిత్వ సర్వే కొలతలలో ఏవైనా మార్పులు ఉంటే డి.టి.ను సంప్రదించండి

విశాలాంధ్ర-లక్కిరెడ్డిపల్లి : సమిత్వ సర్వే కొలతలలో ఏవైనా మార్పులు ఉంటే డిప్యూటీ తహసీల్దార్ ను సంప్రదించాలని ఎంపీడీవో రెడ్డయ్య పేర్కొన్నారు. శనివారం బి.ఎర్రగుడి పంచాయతీ నందు సమిత్వ గ్రామ సభ నిర్వహించారు. ఈ సమావేశంలో డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి మాట్లాడుతూ గతంలో కొనిన స్థలాలు కొలతలు మధ్యలో ఆగిపోయి కోర్టులో పెండింగ్ ఉన్న అటువంటి వాటికి ఆ ప్లాట్ ఏరియా సమిత్వ సభ ద్వారా మార్పులు చేసుకోవచ్చున్నారు. సమస్య ఉన్నవారు స్థానిక తాసిల్దార్ కు అప్పిలు చేయాలని సమస్యను పరిష్కరించుకోవచ్చని ఆమె తెలియజేశారు. రెవెన్యూ సిబ్బంది ఆ ప్లాట్ల వద్దకు వచ్చి కొలతలు వేసి సక్రమంగా నిర్వహిస్తారని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్ రెడ్డెన్న, డిప్యూటీ ఎంపీడీవో ఉషారాణి, స్థానిక సర్పంచ్,పంచాయతీ సెక్రెటరీ, సచివాలయ సిబ్బంది ప్రజలు పాల్గొన్నారు.

రోడ్డు భద్రత నియమాలు ప్రతి ఒక్కరి బాధ్యత - ఎస్ఐ జగదీశ్వర్ రెడ్డి

విశాలాంధ్ర - లింగాల : మండల పరిధిలోని చిన్నకుడాల విద్యుత్ కేంద్రం వద్ద లింగాల ఎస్సై జగదీశ్వర్ రెడ్డి శనివారం వాహన తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించిన పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్ తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలి, నాలుగు చక్రాల వాహనదారులు సీట్ బెల్ట్ ధరించాలని అవగాహన కల్పించారు. పత్రాలు సరిగా లేని వాహనదారులకు, హెల్మెట్ ధరించని వారికి చలానాలు విధించినట్లు ఎస్సై తెలిపారు. రోడ్డు భద్రత నియమాలు పాటించడం ద్వారా ప్రమాదాలు, రోడ్డు మరణాలు నివారించవచ్చని ఆయన పేర్కొన్నారు.

ఆదిత్యలో జనరేటివ్ ఏఐపై విద్యార్థి నైపుణ్యాభివృద్ధి వర్క్‌షాప్

విశాలాంధ్ర- మదనపల్లె:ఆదిత్య ఇంజినీరింగ్ కాలేజ్ నందు మదనపల్లె లో రిసెర్చ్, డెవలప్‌మెంట్ సెల్, ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ సెల్ సంయుక్తంగా శనివారం ఒకరోజు విద్యార్థి నైపుణ్యాభివ ృద్ధి వర్క్‌షాప్ ను విజయవంతంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బాగంగా పలు ఏఐ టూల్స్ అంశాలపై రెండు సెషన్లుగా నిర్వహించబడింది. ఈ వర్క్‌షాప్‌లో బీటెక్ విద్యార్థులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో అనంతలక్ష్మి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ, సైన్సెస్ (ఆటోనమస్) అధ్యాపకులు డా. మురళీధర్ కుర్ని, అసోసియేట్ ప్రొఫెసర్, కంప్యూటర్ సైన్స్, ఇంజినీరింగ్ విభాగం వారు హాజరై విలువైన ఉపన్యాసాలు అందించారు. జనరేటివ్ ఏఐ టూల్స్ ఉపయోగించి వినూత్న ప్రాజెక్ట్ ఐడియాల రూపకల్పన, వాటి అమలు విధానాలు, అలాగే ప్రాజెక్టులను పరిశోధన పత్రాలు, పేటెంట్లుగా మార్చు చేసే విధానాలపై స్పష్టమైన అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో 250 మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని, ఇంటరాక్టివ్ సెషన్ల ద్వారా సందేహాలను నివ ృత్తి చేసుకుంటూ చురుకుగా చర్చల్లో పాల్గొన్నారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, పరిశోధనా దృక్పథం, ఆవిష్కరణాత్మక ఆలోచనలపై విలువైన జ్ఞానం పొందారు. విద్యార్థుల అకడమిక్ మరియు పరిశోధనాత్మక నైపుణ్యాలను పెంపొందించే దిశగా, ఇంటరాక్టివ్, ప్రాయోగిక దృక్పథంతో నిర్వహించిన ఈ వర్క్‌షాప్ ఎంతో ఉపయోగ కరంగా నిలిచిందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కకళాశాల సెక్రటరీ, కరస్పాండెంట్ ఆర్.రామమోహన్ రెడ్డి,ప్రెసిడెంట్ ఎం. నాగమల్లా రెడ్డి,డైరెక్టర్ డా. ఎస్. రామలింగ రెడ్డి,ప్రిన్సిపాల్ డా. రాయుడు పెయ్యాల, ఆర్, డి కన్వీనర్ డా. పి. గంగాధర రెడ్డి, కళాశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రాజ్యాంగం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

చైతన్య సదస్సులో న్యాయవాదుల సంఘం నాయకులు

విశాలాంధ్ర-గాలివీడు : విద్యార్థులు చిన్న వయసు నుంచే రాజ్యాంగం, చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని భారత న్యాయవాదుల సంఘం కడప,అన్నమయ్య జిల్లాల వర్కింగ్ ప్రెసిడెంట్ టి. ఈశ్వర్, రాష్ట్ర కమిటీ సభ్యులు ఆనంద్ కుమార్ అన్నారు.భారత న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో గాలివీడులోని రవిచంద్ర గౌతమ్ పాఠశాలలో శనివారం "రాజ్యాంగం- చట్టాలపై అవగాహన"అనే అంశంపై చైతన్య సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అన్ని కులాలు, మతాలకు పవిత్ర గ్రంథంలాంటిదని, చట్టాలపై అవగాహన వల్ల నేరాలకు దూరంగా ఉండవచ్చన్నారు. విద్యార్థులు తమ హక్కులు తెలుసుకొని బాధ్యతాయుత పౌరులుగా ఎదగాలని సూచించారు.విద్యార్థుల సందేహాలకు న్యాయవాదులు సమాధానాలు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం న్యాయవాదులు షింటో ఇమ్మానుయల్,సైజు థామస్ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఏపీ సీఎంకు బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ద ఇయర్ అవార్డుపట్ల హర్షం

విశాలాంధ్ర- పీలేరు :సీఎం చంద్రబాబు నాయుడుకి "బిజినెస్ రిఫార్మర్ ఆఫ్ ది ఇయర్ " అవార్డు ప్రకటించిన ఎకనా మిక్ టైమ్స్ సంస్థకు పీలేరు టీడీపీ ముస్లిం మైనారిటీ నాయకులు మోదీన్ (బుజ్జు), నౌలక్ బాషా లు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు 70 ఏళ్ల వయసులో కూడా 25 ఏళ్ల కుర్రోడు లాగాపరిపాలనలోతనదైనముద్రచూపిస్తున్నమనసీఎంచంద్రబాబునాయుడుకిహృదయపూర్వక శుభాకాంక్షలుఅభినందనలుతెలియజేస్తున్నామంటున్నారు.సీఎం చంద్రబాబు గత ఎన్నికల ప్రచారంలో పీలేరు బహిరంగ సభలో మదనపల్లి జిల్లా తో పాటు పీలేరు ఎమ్మెల్యే గా నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని పీలేరునియోజక వర్గప్రజలు గెలిపిస్తే మంత్రి పదవి ఇస్తాను అని సభ ముఖంగా తెలియపరిచ్చారని అన్నారు. తమ నేత పీలేరు ఎమ్మెల్యే నల్లారి కిషోర్ కుమార్ రెడ్డిని మంత్రి పదవి ఇవ్వాలని సీఎం, చంద్ర˘బాబు, మంత్రి నారా లోకేష్‌కు కోరుకుంటు, అల్లాను ప్రార్థిస్తున్నామని మోదీన్ (బుజ్జు), నౌలక్ లు తెలిపారు.

పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి : పురం రామమూర్తి

విశాలాంధ్ర- పీలేరు :పిచ్చి మొక్కలు చెత్త వ్యర్థాలను తొలగించడం పరిసరాల పరిశుభ్రత, ఆరోగ్యకర జీవన విధానం, పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని పీలేరు పంచాయతీ కార్యదర్శి బ్రహ్మానంద రెడ్డి, ఏఎంసి చైర్మన్ పురం రామమూర్తి అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకుప్రతి నెల మూడో శనివారం జరిగే స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం నిర్వహించాల్సి ఉంది అందులో భాగంగానేపీలేరు పంచాయతీ ఈవో బ్రహ్మానందం రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక పంచాయతీ కార్యాలయంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పీలేరు ఏఎంసీ చైర్మన్ పురం రామమూర్తి, సింగల్ విండో చైర్మన్ ఎల్లెల రెడ్డప్ప రెడ్డి, టిడిపి ముఖ్య నాయకులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పచ్చదనాన్ని పెంపొందించేందుకు ప్రతి ఒక్కరూ ఒక మొక్క నాటి వాటిని సంరక్షించాలని పట్టణంలోని చుట్టుపక్కల పరిసర ప్రాంతాలు పరిశుభ్రంగా ఉంచాలని, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని పంచాయతీ కార్మికులకు సూచించారు.స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమం ద్వారా పౌరుల్లో పర్యావరణ పరిరక్షణ పై అవగాహన పెరుగుతుందని, పరిశుభ్రత వల్ల ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చునని ప్రతి ఒక్కరూ తమ సామర్థ్యం మేరకు శ్రమదాన కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని శుభ్రతతో పాటు సమాజసేవే లక్ష్యంగా ఈ కార్యక్రమం ప్రజల్లోకి తీసుకువెళ్లాలని అందరితో ప్రమాణం చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ నేత పోలిశెట్టి సురేంద్ర (సాపల సూరి) దేవి రెడ్డి రమణారెడ్డి, రైతు మార్కెట్ యార్డ్ డైరెక్టర్ రహమతుల్లా, రెడ్డి ముని, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తోపాటు కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానుప్రకాష్‌కు సన్మానం

విశాలాంధ్ర-పులివెందుల:స్థానిక విద్యాధరి పాఠశాలలో శనివారం గ్రంధాలయ సంస్థ చైర్మన్ భానుప్రకాష్‌ను లయన్స్ క్లబ్ మెంబర్స్ ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో లయన్ ప్రెసిడెంట్ డివి గోపాల్ రెడ్డి, సెక్రటరీ లయన్ జి రామకృష్ణారెడ్డి, లయన్ ట్రెజరర్ ఎన్, ఎస్ వి గోపాల్ రావు, లయన్ పగడాల రాజశేఖర్‌లు పాల్గొన్నారు.

స్మార్ట్ కిచెన్‌ను పరిశీలించిన కలెక్టర్లు

విశాలాంధ్ర-చింతకొమ్మదిన్నె : మండలంలోని జిల్లా పరిషత్ హై స్కూల్‌లోని స్మార్ట్ కిచెన్‌ను శనివారం అల్లూరి సీతారామరాజు, శ్రీకాకుళం జిల్లాల కలెక్టర్లు పృథ్వీరాజ్ కుమార్, రోహిత్‌లు సందర్శించారు. అనంతరం అక్కడున్న వాటిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుడిపల్లిలో జగన్ ముందస్తు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర-పులివెందుల: పట్టణంలోని ఎర్రగుడిపల్లిలో శనివారం వైసిపి అధినేత జగన్ ముందుస్తు వేడుకలు కోళ్ల భాస్కర్, కృష్ణమూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. ఈ వేడుకలకు మున్సిపల్ వైస్ చైర్మన్ వైయస్ మనోహర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున మహిళలు పిల్లలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు

విద్యుత్ షాక్‌తో రైతన్న బలి



విశాలాంధ్ర- మదనపల్లె : విద్యుత్ షాక్‌తో రైతు మృతి చెందిన సంఘటన మదనపల్లె మండలంలో శనివారం చోటు చేసుకుంది. కుటుంబీకుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. మదనపల్లె రూరల్ ప్రాంతం యనమల వారిపల్లికి చెందిన దాసన్న కొడుకు రైతు వై.చంద్రశేఖర్ (56), ఊరికి సమీపంలో ఉన్న తన వ్యవసాయ బోరు వద్దకు పాడి పశువులకు గడ్డి కోసుకు రావడానికి ఉదయం వెళ్ళాడు. అక్కడ నేలపై ఉన్న విద్యుత్ వైర్లకు కరెంటు సరఫరా రావడంతో గడ్డి కోస్తూ, షాక్ గురై రైతు అక్కడి కక్కడే మ ృత్యువాత పడ్డాడు. తాలూకా పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పారిశుద్ధ్య చర్యలు చేపట్టిన పంచాయతీ అధికారులు

విశాలాంధ్ర-పెద్దతిప్ప సముద్రం: పెద్దతిప్ప సముద్రం గ్రామంలో ని పెద్దిరాజు వీధిలో చెత్త దిబ్బలను పంచాయతీ సిబ్బంది శనివారం తొలగించారు. శనివారం విశాలాంధ్ర దిన పత్రికలో స్వఛ భారత్ అమలెక్కడ అని శీర్షికలో వార్త ప్రచురితమైంది. వార్తను చూసి స్పందించినకార్యదర్శి షబీనా చెత్తను తొలగించాలని పంచాయతీ సిబ్బంది నీ ఆదేశించడంతో సిబ్బంది చెత్త దిబ్బలను తొలగించి. మురికి కాలువలో పేరుకుపోయిన చెత్త చెదరని తొలగించారు. బ్లీచింగ్ చ ల్లి పారిశుద్ధ చర్యలు చేపట్టారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర-గుర్రంకొండ: పుట్టిన బిడ్డనుంచి ఐదు సంవత్సరాలలోపు పిల్లలు ప్రతి ఒక్కరు పోలియో చుక్కలు వేయించు కోవాలని భారతదేశాన్ని పోలియోలేని దేశంగా తీర్చిదిద్దాలని బస్టాండ్లో జాగృతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆదివారం ఈ కార్యక్రమం కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎండి జమీర్ వైద్యాధికారులు పాల్గొన్నారు.

పల్స్‌పోలియో ర్యాలీ :

గుర్రం కొండ పీహెచ్‌సీలో శనివారం పల్స్‌పోలియో దినం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. పీహెచ్‌సీ, గవర్నమెంట్ జూనియర్ కాలేజీ సంయుక్త ఆధ్వర్యం కార్యక్రమం నిర్వహించారు. ప్లకార్డు చేత పట్టుకుని నినాదాలు చేశారు. ప్రిన్సిపాల్ కమలాకర్, మెడికల్ ఆఫీసర్ డా.బుచ్చి రెడ్డి మాటాడుతూ 21న పల్స్పోలియో కార్యక్రమం సందర్భంగా గుర్రం కొండ పరిదిలో 21 బుతులో 0 నుండి 5 సంవత్సరాల పిల్లలకి పల్స్ పోలియో చుక్కలు వేస్తారని తెలిపారు. బస్టాండ్‌లో కూడా ఈ కార్యక్రమం జరుగుతుంది, పోలియో చుక్కలు పిల్లలందరికి వేయాలన్నారు.ఈ కార్యక్ర మంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కమలాకర్, హెడ్ మాస్టర్ థకై ఉల్లాఖాన్, క్రుషి సంస్థ సభ్యులు శ్రీనివాసులు, చంద్ర నాగమ్మ , సీతా రామయ్య, కృషి సంస్థ సభ్యులు పీఈలు, ఆశాలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

మునిసిపాలిటీలో అద్దె గదులకు వేలం..

విశాలాంధ్ర -ఎర్రగుంట్ల : స్థానిక పురపాలకకు చెందిన మూడు గదులను బాడుగకు ఇచ్చేందుకు వీలుగా ఈనెల 26వ తేదీన శుక్రవారం ఉదయం 10:30 గంటలకు పురపాలిక కార్యాలయంలో వేలం నిర్వహించనున్నట్లు మున్సిపల్ కమిషనర్ శేష పనితెలిపారు. ముద్దనూరు రోడ్డులోని లైబ్రరీ కాంప్లెక్స్ ప్రాంగణంలోని 3వ నెంబర్ గల గ్రౌండ్ ఫ్లోర్ గది అలాగే ఇక్కడి 8, 9 నంబరు గల ఫస్ట్ ఫ్లోర్ గదులను అద్దె ప్రాతిపదికన ఇవ్వనున్నట్లు కమిషనర్ వివరించారు. 3వ గదికి రూ.8,475 మిగతా వాటికి రూ.2 వేల వరకు అద్దెకరారు చేసినట్లు శేష పని తెలిపారు.3వ గదికి గుడ్ విల్ కింద రూ 15 వేలు మిగతా వాటికి రూ.5 వేలు చెల్లించాల్సి ఉందని కమిషనర్ అన్నారు. వేలంలో పాల్గొన దలచినవారు ప్రవేశ రుసుము కింద వెయ్యి రూపాయలు చెల్లించాల్సి ఉందని శేషఫణి వివరించారు.

వైసీపీ జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బండి వెంకట సాయి పరుశురాం

విశాలాంధ్ర-గాలివీడు:అన్నమయ్య జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా మండల కేంద్రంలోని పక్కిరెడ్డి గారి పల్లెకు చెందిన బండి వెంకట సాయి పరుశురాంను నియమించినట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. వైఎస్ఆర్‌సీపీ పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు రాష్ట్ర వైకాపా కార్యాలయం నుంచి విడుదలైన జాబితాలో ఆయనకు చోటు దక్కింది.ఈ సందర్భంగా బండి వెంకట సాయి పరుశురాం మాట్లాడుతూ,తనపై నమ్మకం ఉంచి జిల్లా బీసీ సెల్ ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర వైఎస్ఆర్‌సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్ రెడ్డి,రాజంపేట పార్లమెంట్ సభ్యులు మిథున్ రెడ్డి, మండల అధ్యక్షులు మిట్టపల్లి యదుభూషణ్ రెడ్డి,మండల మైనార్టీ నాయకులు ఎస్‌కే కు క ృతజ్ఞతలు తెలిపారు.పార్టీ పటిష్టతకు అహర్నిశలు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి :మలేరియా అధికారి రామచంద్రారెడ్డి

విశాలాంధ్ర -రాజంపేట : ప్రతికూల వాతావరణం దృష్ట్యా వ్యాపిస్తున్న సీజనల్ వ్యాధులను కట్టడి చేసేందుకు ముందుస్తు నివారణ చర్యలను చేపట్టాలని మలేరియా అధికారి రామ చంద్రారెడ్డి అన్నారు. శనివారం రాజంపేట మండల పరిధిలోని కూర్చవారిపల్లి సచివాలయం పరిధిలోని అగ్రహారంలో డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ సానే శేఖర్, అకేపాడు డాక్టర్ అశ్విని చంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా మలేరియా అధికారి రామచంద్రారెడ్డి ఏంటమలజీ బృందం వెంకటేష్, రిమ్స్ ప్రొఫిసర్స్ డాక్టర్ సునీల్ దుత్త,జనరల్ మెడిసిన్ డాక్టర్ నవాజ్ షరీఫ్, మైక్రోబయాలజీ డాక్టర్ హర్షితలు పర్యటించి డెంగు, చికన్ గున్య, మలేరియా బోధకాలు, మెదడు వాపు, జ్వరం, స్క్రబ్,టైఫున్ టైఫాయిడ్, అతిసారా వ్యాధులు గురించి ప్రజలను అడిగి తెలుసుకోవడం జరిగింది.కొన్ని ఇండ్ల దగ్గరకు వెళ్లి జ్వరాలు వచ్చిన వెంటనే గవర్నమెంట్ హాస్పిటల్‌కు చెక్ చేయించుకోవాలని సూచించారు. అలాగే అనుమానితులను నుండి హాస్పిటల్ సిబ్బంది ద్వారా షాంపుల్‌ను సేకరించి పరీక్ష నిమిత్తం రిమ్స్‌కు పంపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా మలేరియా అధికారి మాట్లాడుతూ వారానికి ఒక సారి ఇంటిలో నిలువ ఉన్న నీటిని సుబ్రము చేసుకోవాలని, ఇంటి చుట్టు పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు సూచించారు. ఫ్రైడే డ్రైడే కార్యక్రమం ప్రతి శుక్రవారం ఏఎన్ఎంలు ప్రతి ఇంటికి వెళ్లి సీజనల్ వ్యాధులు గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశాలు ఇవ్వడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ నరేష్, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ యస్. యస్. దాస్, ఆరోగ్య విస్తరణ అధికారి శంకర్ రాజు, టీబి సూపర్వైజర్ జయప్రకాష్, హెచ్ ఏ. ఖాదర్ వల్లి, ఏఎన్ఎంలు,ఆశ వర్కర్లు తదితరులు పాల్గున్నారు.

104 ఎం.ఎం.యు ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

విశాలాంధ్ర-గాలివీడు: రాష్ట్రవ్యాప్తంగా 104 ఎం.ఎం.యు (మొబైల్ మెడికల్ యూనిట్స్) ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని 104 ఉద్యోగ సంఘ నాయకులు ప్రభుత్వాన్ని కోరారు.శనివారం 104 సిబ్బంది డేటా ఎంట్రీ ఆపరేటర్ వినయ్, డ్రైవర్ నాగార్జున తమ సమస్యల పరిష్కారం కోసం ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యులకు వినతిపత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ 104 ఉద్యోగుల సమస్యలను అధికారులకు తెలియజేశారనే కారణంతో రాష్ట్ర ప్రధాన కార్యదర్శికి సస్పెన్షన్ లెటర్ ఇవ్వడం అన్యాయమని,ఆ లెటర్‌ను వెంటనే రద్దు చేసి విధుల్లోకి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.యాజమాన్యం ద్వారా తగ్గించిన జీతాలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని, గతంలో మాదిరిగానే సంవత్సరానికి 15 క్యాజువల్ లీవ్స్ ఇవ్వాలని కోరారు.అలాగే 104 వాహనాలలో బఫర్ ఉద్యోగులను పూర్తిస్థాయిలో నియమించాలని విజ్ఞప్తి చేశారు. యాజమాన్యం బాధ్యతలు స్వీకరించి ఏడు నెలలు పూర్తయినా ఇప్పటివరకు ఉద్యోగులకు పే స్లిప్పులు,నియామక పత్రాలు, ఐడీ కార్డులు ఇవ్వకపోవడం దురద ృష్టకరమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాలలో 104 సేవలు ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిపెడుతున్నాయని, ముఖ్యంగా బీపీ, షుగర్, ఫిట్స్ వంటి దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న గ్రామ ప్రజలకు మందులు పూర్తిస్థాయిలో అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.గత అరబిందో యాజమాన్యం కాలానికి సంబంధించిన బకాయిలను పూర్తిగా చెల్లించి ఉద్యోగులకు న్యాయం చేయాల్సిన బాధ్యత ప్రభుత్వానిదేనని స్పష్టం చేశారు.